



www.aksharamtelugudaily.com

సుభం

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 3 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 273 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



# బ్రాండ్‌గా తెలంగాణ!

- ట్రాఫిక్ నుంచి డ్రగ్స్, గంజాయి నియంత్రణ వరకూ అన్నింట్లో మన రాష్ట్రం ప్రత్యేకతను చాటాలి
- ఠాణాకో క్యూఆర్ కోడ్.. స్కాన్ చేసి ఫిర్యాదులు
- వాటిని క్రోఢీకరించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- పేదలైనా, ధనికులైనా చట్టం, న్యాయం ఒకేలా ఉండాలి
- ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ టెక్నాలజీని వాడాలి
- ఒకే గొడుగు కిందకు హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి
- ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసాను కల్పించాలి
- పోలీసు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

"రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్లలోని సిబ్బంది పనితీరు, వ్యవహార శైలిపై ఎప్పటికప్పుడు నివేదికలు సేకరించాలి. ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక 'క్యూఆర్' కోడ్ ఇవ్వాలి. ఫిర్యాదు చేయడానికి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లారని అనుకుందాం. అప్పుడు అక్కడి సిబ్బంది వారితో వ్యవహరించిన విధానాన్ని తెలిపేందుకు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడనుంది. దానిని స్కాన్ చేయగానే.. ఫోన్‌లోనే పలు ప్రశ్నలతో కూడిన ఒక పేజీ రావాలి. సంబంధిత వ్యక్తులు తమ అభిప్రాయాన్ని అందులో నమోదు చేస్తారు. ఇలా వచ్చిన అభిప్రాయాలను క్రోఢీకరించి, వాటిపై ప్రభుత్వం ఒక నిర్ణయం.. ఆపై చర్యలు తీసుకుంటుంది" అంటూ పోలీసు శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. న్యాయం విషయంలో



## రైతు భరోసాపై రేవంత్ సర్కార్

# వేగంగా అడుగులు



**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలపై సబ్ కమిటీ చర్చించనుంది. రైతు భరోసాపై నివేదికను తయారుచేసి ఈనెల 4న కేబినెట్ ముందు సబ్ కమిటీ ఉంచనుంది. రైతు భరోసాకు సీలింగ్ పెట్టడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఉద్యోగస్తులకు, ప్రజా ప్రతినిధులకు, ఐటీ పేయర్స్‌కు రైతు భరోసాపై సబ్ కమిటీ చర్చించనుంది. తెలంగాణ రైతులకు రైతు భరోసా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికే రైతు భరోసాకు అవసరమైన నిధులను సమకూర్చుకుంది సర్కార్. సంక్రాంతి పండుగ నుంచి రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.7500ల చొప్పున రైతు భరోసాను



# ఈడి విచారణకు బీఎల్ఎన్ రెడ్డి డుమ్మా..





**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ ఫార్ములా ఈ కారు రేసు కేసు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఒక వైపు దర్యాప్తు చేస్తుండగా, మరోవైపు విచారణకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ హయాంలో చీఫ్ ఇంజనీర్‌గా పని చేసిన బీఎల్ఎన్ రెడ్డిని విచారణకు పిలిచింది. అయితే, బీఎల్ఎన్ రెడ్డి నేడు ఈడి విచారణకు డుమ్మా కొట్టారు. విచారణకు రావడానికి తనకి మరింత సమయం కావాలని కోరుతూ ఈ కేసును దర్యాప్తు చేస్తున్న జాయింట్ డైరెక్టర్ కు మెయిల్ చేశారు.కాగా, ఈ వ్యవహారంలో ఆయా శాఖల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి.. నగదు బదిలీలో అవకతవకలు నిర్ధారణకు వచ్చిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్,

# సాగు భూమికే భరోసా

## 14 నుంచి రైతుల ఖాతాలలో నిధులు జమ



**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

నూతన సంవత్సరం వేళ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిచ్చే రైతు భరోసా నిధులను 2025, జనవరి 14వ తేదీ నుండి రైతుల ఖాతాల్లో జమ చేయాలని సూత్రపాయంగా నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా స్కీమ్ గైడ్ లైన్స్ రూపకల్పన కోసం ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో భేటీ అయ్యింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి, కోమటిరెడ్డి సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాల రూపకల్పనపై మంత్రి వర్గ ఉప సంఘం సుధీర్ఘంగా చర్చించారు.

## విద్యార్థినిలు స్నానం చేస్తుండగా

# వీడియోలు రికార్డ్..



# గుకేశ్‌కు ఖేల్‌రత్న అవార్డు..

## మనుబాకర్‌తో సహా మరో ఇద్దరికి..



**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

నలుగురికి అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును కేంద్రప్రభుత్వం ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన షూటర్ మనుబాకర్‌కు ఖేల్‌రత్న అవార్డు లభించింది. తొలుత ఖేల్‌రత్న నామినేషన్లలో లేని మనుబాకర్ పేరు లేకపోవడంతో తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. చెస్ ఛాంపియన్ గుకేశ్, పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం

## అక్రిడిటేషన్ల జారీకి సంబంధించిన నివేదిక కమిటీ ఏర్పాటు



# బ్రాండ్‌గా తెలంగాణ!

పేద, ధనిక అనే తేడా లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పేదవారైనా, ధనికులైనా ప్రభుత్వానికి అందరూ సమానమేనని, ఎట్టి పరిస్థితుల్లో న్యాయం ఏ ఒక్కరికీ చుట్టంగా వ్యవహరించకూడదని వ్యాఖ్యానించినట్టు తెలిసింది. నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలతోపాటు ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసా కల్పించేందుకు అవలంభించాల్సిన విధానాలను వివరించారు. "ట్రాఫిక్ నియంత్రణ నుంచి మహిళల రక్షణ, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, డ్రగ్స్, గంజాయిని అరికట్టే అంశం వరకూ ప్రతీ విషయంలో తెలంగాణ ఒక బ్రాండ్‌గా మారాలి. అందుకోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. ఇతర రాష్ట్రాలు కూడా ఏదైనా అంశంపై అధ్యయనం చేయాలంటే రాష్ట్రంవైపు చూడాలి. ఆ విధంగా రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా తయారు చేద్దాం" అని సీఎం రేవంత్ రెడ్డి పలు శాఖల ఉన్నతాధికారులకు నిర్దేశించారు. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధిలో శాంతిభద్రతల విభాగానిదే కీలకపాత్ర అని, ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి కట్టడికి మరింత పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, తెలంగాణను గంజాయి లేని రాష్ట్రంగా మార్చాలని తేల్చి చెప్పారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, ఇప్పటికే అందుబాటులో ఉన్న 'షీ టీమ్'లను మరింత పటిష్ఠం చేయాలని చెప్పారు. మహిళలకు ప్రభుత్వంపై ఒక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణకు అత్యాధునిక టెక్నాలజీ

రాష్ట్రంతోపాటు ప్రధానంగా రాజధాని హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. దీనికి సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలతోపాటు టెక్నాలజీని మరింతగా వినియోగించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఇకపై ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల్లో విధానాలపై చర్చించకూడదని, ఈ విషయంలో రాష్ట్రానికే ప్రత్యేక విధానం ఉండాలని వివరించారు. "ఇందుకు డ్రోన్ టెక్నాలజీని వాడుకోవాలి. ఏ కూడలిలో ఎన్ని వాహనాలు ఉన్నాయి? అవి వెళ్లేందుకు ఎంత సమయం పడుతుందనే అంశాన్ని బేరీజు వేసి సిగ్నల్స్ ఇచ్చే సెన్సర్లతో కూడిన డ్రోన్‌లను అందుబాటులోకి తీసుకు వచ్చే విషయంపై దృష్టి సారించాలి. తద్వారా ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ వేగంగా కదిలేందుకు అవకాశం ఉంటుంది" అని సీఎం అభిప్రాయపడినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పెద్ద పెద్ద కమ్యూనిటీలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్న ప్రాంతాల నుంచి ఉదయం, సాయంత్రం వచ్చి, వెళ్లే వాహనాలు, అవి ఒకేసారి బయటకు రావడంతో కలిగే ట్రాఫిక్ అంతరాయాల గురించి ప్రస్తావించినట్టు సమాచారం.

వాన నీటిని ఒడిసిపట్టాలి

హైదరాబాద్ మహా నగరంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడానికి మరిన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఆయన కన్హా శాంతివనాన్ని సందర్శించినప్పుడు అక్కడ ఉన్న 'రెయిన్ ఫారెస్ట్' (వర్షపు నీటిని ఒడిసిపట్టే) విధానాన్ని వివరించినట్లు తెలిసింది. ఆ విధంగానే వర్షపు నీటిని ఒడిసిపట్టాలని జీహెచ్ఎంసీ, మునిసిపల్ శాఖ అధికారులకు సూచించారు. నగరంలోని రాజ్‌భవన్ రోడ్డులో, ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేస్తున్న రెండు భూగర్భ వర్షపు నీటి ట్యాంకుల విషయాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. నీటి విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని సూచించినట్టు తెలిసింది. వానాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్‌వాసులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ శాఖ, హైదరాబాద్ వాటర్ బోర్డు, మెట్రో వ్యవస్థలన్నీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం హైడ్రాతోపాటు ఈ శాఖలన్నీ ఒకే గొడుగు కింద ఉండి పని చేయాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట: సంక్రాంతికి రైతు భరోసా ప్రారంభమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలో విధివిధానాలను సబ్ కమిటీ ఫైనల్ చేస్తుందని అన్నారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఇవాళ(గురువారం) కోహెడ, కరీంనగర్‌లోని చిగురుమామిడిలో కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సంక్రాంతికి రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ప్రతి కార్యకర్త పట్టుదలతో పార్టీ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎవరి జోక్యం ఉండదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎవరి జోక్యం ఉండదని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు.

సబ్‌కమిటీ భేటీలో కీలక అంశాలపై చర్చ..

తెలంగాణ కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం ఈరోజు(గురువారం) రాష్ట్ర సచివాలయంలో జరిగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. పలు కీలక అంశాలపై కమిటి చర్చించింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధి విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే రైతు భరోసా విధివిధానాలపై చర్చ కొలిక్కిరాలేదు. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలనే దానిపై తర్జనభర్జనలు పడుతున్నారు. ఎంత సీలింగ్ పెట్టాలి అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. కాగా ఈనెల 4న కేబినెట్ ముందు సబ్ కమిటీ నివేదిక ఉంచనుంది. అయితే సీఎం రేవంత్‌రెడ్డితో సబ్ కమిటీ సమావేశమై విధివిధానాలు ఖరారు చేయాలని నిర్ణయం తీసుకుంది.

# రైతు భరోసాపై రేవంత్ సర్కార్ వేగంగా అడుగులు

అందించేందుకు సిద్ధమైంది. రైతు భరోసాకు అవసరమైన విధివిధానాలను ఖరారు చేయడంపై దృష్టి సారించిన సర్కార్.. కేబినెట్ సబ్ కమిటీని నియమించింది.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ఈ సబ్ కమిటీని నియమించింది. సబ్ కమిటీ ఇప్పటికే డిసెంబర్ 29న సచివాలయంలో సమావేశమై విధివిధాలనపై చర్చించిన విషయం తెలిసిందే. దాదాపుగా అన్ని విషయాలలో ఏకాభిప్రాయం వచ్చినప్పటికీ కొన్నింటిలో ఏకాభిప్రాయం కుదరని పరిస్థితి. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు , ఐటీ పేయర్స్ ఏలాంటి నిర్ణయం తీసుకోవాలి, రైతులకు ఎంత భూమి ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా ఇవ్వాలా? లేదంటే ఇన్ని ఎకరాలకు మాత్రమే రైతు భరోసా అంటూ కటాఫ్ పెట్టాలా అనే దానిపై సర్కార్ తర్జభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 29న జరిగిన సబ్ కమిటీలో ఈ అంశాలపై ఏటూ తేల్చుకోలేక పోయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మరొక్కసారి భేటీ అయి ఈ అంశాలపై చర్చించాలని సమావేశాన్ని వాయిదా వేశారు.

తిరిగి ఈరోజు కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఇందులో ప్రధానంగా ఉద్యోగస్తులకు, ప్రజా ప్రతినిధులకు, ఐటీ పేయర్స్‌కు రైతు భరోసాపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను వేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, టాక్స్ పేయర్స్ విషయంలో సబ్ కమిటీలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈనెల 4న తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశం లోపు రైతు భరోసాపై విధి విధానాలు ఖరారు చేసి అందజేస్తే.. సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంటుంది. కాగా.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల నుంచి ఏ విధమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయనే దానిపై నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులకు కేబినెట్ సబ్ కమిటీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో రైతుల వేదికల ద్వారా సమావేశాలు పెట్టి గ్రామస్థాయి నుంచి రిపోర్టులను ప్రభుత్వానికి అందజేశారు అధికారులు. వాటి ఆధారంగా రైతు భరోసాపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక మొత్తానికి సంక్రాంతికి రైతుల ఖాతాలో ఎకరాకి రూ.7500 రైతు భరోసా డబ్బులను జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## సాగు భూమికే భరోసా

సాగు భూమికే భరోసా నిధులు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగా కాకుండా కేవలం సాగు చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇంప్లిమెంట్ చేయాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది.. అలాగే రైతు భరోసా పథకం కోసం దరఖాస్తులు స్వీకరించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు రెండు రోజుల పాటు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి.. వాటిని పరిశీలించిన అనంతరం విధివిధానాలు ఖరారు చేయనున్నారు.

శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రంలోని సాగు భూములు గుర్తించి కేవలం సాగుదారులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని సబ్ కమిటే భేటీలో చర్చ జరిగింది. అలాగే ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ఏడాదికి ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని ఇందులో ఎలాంటి కోత పెట్టొదని మంత్రి వర్గం ఉప సంఘం సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

ధరణి పోర్టల్ ప్రకారం రాష్ట్రంలో ఒక కోటీ 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతు బంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగు చేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని.. ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరోసా నిధులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం.. ఒక కోటీ 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగు చేసే భూమి కోటీ 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది.. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం నాడు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సబ్ నివేదిక అందజేస్తారు.. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు ఈ పథకం విధివిధానాలు ఖరారు చేసి అర్హులైన రైతులకు ఈ నెల 14 నుంచి వారి ఖాతాలలో నిధులు జమ చేయనుంది ప్రభుత్వం.

## విద్యార్థినిలు స్నానం చేస్తుండగా వీడియోలు రికార్డ్..

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

మేడ్చల్ సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. గర్ల్స్ హాస్టల్ ఎదుట విద్యార్థినిలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. హాస్టల్ బాత్ రూముల్లో సీసీ కెమెరాలు పెట్టారంటూ విద్యార్థినిలు ఆందోళన బాట పట్టారు. తాము స్నానం చేస్తుండగా.. వీడియోలు రికార్డు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేస్తున్నారు. విద్యార్థినిల ఆందోళనతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. అయితే హాస్టల్‌లో వంట చేసే వారిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

కాగా, బాత్ రూముల్లో సీసీ కెమెరాలు పెట్టారంటూ నిన్న(బుధవారం) రాత్రి నుంచి విద్యార్థినిలు ఆందోళనకు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు విద్యార్థినిలను కలిశారు. అనంతరం వారితో కలిసి నేడు హాస్టల్ ఎదుట మళ్లీ నిరసనకు దిగారు. నిందితులను తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. వి వాంట్ జస్టిస్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తున్నారు. హాస్టల్ వార్డెన్ ప్రీతి బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు టీవీలు, వార్తాపత్రికల ద్వారా విషయం తెలుసుకున్న విద్యార్థినిల తల్లిదండ్రులు హుటాహుటిన కళాశాల వద్దకు చేరుకున్నారు. దీంతో కన్నవారిని చూసిన విద్యార్థినిలంతా బోరున విలపించారు. తమకు అన్యాయం జరిగిందంటూ అంతా కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.

మరోవైపు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సీఎంఆర్ కళాశాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థినిలతో మాట్లాడి ఆందోళన విరమించాలని కోరారు. అయితే నిందితులను పట్టుకునే వరకూ నిరసన విరమించేది లేదని యువతులు తేల్చి చెప్పారు. దీంతో విద్యార్థినిల తల్లిదండ్రులతో ఏసీపీ మాట్లాడారు. ఆందోళన విరమించేలా నచ్చచెప్పాలని విజ్ఞప్తి చేశారు. అయితే విద్యార్థినిలు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ మేరకు నలుగురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## అక్రిడిటేషన్ల జారీకి సంబంధించిన నివేదిక కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ల జారీకి సంబంధించిన నివేదికను సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్‌తో కలిసి మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శ్రీ కె.శ్రీనివాస్ రెడ్డి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సమర్పించారు. ఈరోజు (02-01-2025) సచివాలయంలో రెవెన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి.  రాష్ట్ర హెడ్ క్వార్టర్స్, జిల్లా మరియు మండలాల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్లు జారీ చేయడానికి తాజా మార్గదర్శకాలను సమీక్షించి, రూపొందించడానికి శ్రీ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది మరియు డాక్టర్ ఎస్. హరీష్ మెంబర్ కన్వీనర్‌గా ఉన్నారు. ప్రత్యేక కమిటీ. అవసరమైన ఉత్తర్వులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వ ఎక్స్-అఫీషియో స్పెషల్ సెక్రటరీ (ఐ %ఁ%పి. ఆర్ ) శాఖను మంత్రి ఆదేశించారు.

ప్రత్యేక కమిటీ %+.రా.ౕ.చీశీ.1395 +.ూ%. (ఐ %ఁ%పి.ఆర్ ) డిపార్ట్‌మెంట్ 18-10-2024, 45 రోజులలో ఆరు సమావేశాలు నిర్వహించి, తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలను విస్తృతంగా సమీక్షించారు, అలాగే కమిటీలోని ఇతర సభ్యులు శ్రీ కె. శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మరియు ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ శ్రీ. అమెర్ అలీ ఖాన్, సియాసత్ ఉర్దూ దినపత్రిక యొక్క ఎమ్మెల్సీ %ఁ% న్యూస్ ఎడిటర్, శ్రీ అంకం రవి, సి ఇ ఓ , %ఎ%6 ఛానెల్, శ్రీ ఆర్. రవికాంత్ రెడ్డి, పొలిటికల్ ఎడిటర్, ది హిందూ, ఆంగ్ల దినపత్రిక మరియు శ్రీ నారా హరి, సీనియర్ ఫోటోగ్రాఫర్, నవ తెలంగాణ తెలుగు దినపత్రిక.

15-07-2016 నాటి జి. వో .ఎం ఎస్ .నెంబర్ .239 జి .వో .(ఐ %ఁ%పి ఆర్ ) డిపార్ట్‌మెంట్ ప్రకారం 2016లో రూపొందించిన మునుపటి మార్గదర్శకాలను గౌరవనీయమైన హైకోర్టు రెండు గణనల్లో కొట్టివేసింది.

# గుకేశ్‌కు ఖేల్‌రత్న అవార్డు..

సాధించిన భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్‌లను ఖేల్‌రత్న అవార్డుకు కేంద్రం ప్రభుత్వం ఎంపిక చేసింది. దీంతో 32 మందికి అర్జున్ అవార్డులను ప్రకటించింది.

చెస్ ప్లేయర్ డి గుకేష్‌ను కూడా ఖేల్ రత్న అవార్డుతో కేంద్రం సత్కరించనుంది. గత నెల డిసెంబర్ 12న గుకేశ్ చెస్‌లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. సింగపూర్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో చైనాకు చెందిన డింగ్ లిరెన్‌ను ఓడించి గుకేశ్ టైటిల్ గెలుచుకున్నాడు. కేవలం 18 సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ ఛాంపియన్‌గా గుకేష్ నిలిచి వరల్డ్ రికార్డు సాధించాడు. హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ ప్రవీణ్ కుమార్‌లకు కూడా ఖేల్ రత్న అవార్డు ఇవ్వనున్నారు. హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్సీలో భారత జట్టు ఒలింపిక్స్‌లో వరుసగా రెండోసారి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ప్రవీణ్ కుమార్ హైజంప్ టీ64 ఈవెంట్‌లో దేశానికి బంగారు పతకాన్ని అందించాడు. ప్రవీణ్ కుమార్ ఆసియా రికార్డును బద్దలు కొట్టి ఈ ఘనత సాధించాడు. క్రీడా మంత్రిత్వ శాఖ 32 మంది అథ్లెట్లను అర్జున అవార్డుతో సత్కరిస్తుంది. వారిలో 17 మంది పారా అథ్లెట్లు ఉండడం విశేషం.

# ఈడి విచారణకు బీఎల్ఎన్ రెడ్డి డుమ్మా..

ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి పేరును చేర్చింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును క్వాష్ చేయాలంటూ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి కేటీఆర్‌కు స్వల్ప ఊరట లభించింది. ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశాలు జారీ చేసింది.

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఏసీబీ అధికారులకు చేరింది. దీంతో ఫిర్యాదుదారుడు దాన కిషోర్‌ను ఏసీబీ అధికారులు విచారించి.. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. తమ పరిధిలో ఉన్న హెచ్ఎండీఏ ద్వారానే ఎస్ఈవోకు దాదాపు రూ.55 కోట్ల నగదును బదిలీ చేశామని ఏసీబీ ముందు దానకిషోర్ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

## అదే నా లక్ష్యం.. సహకరించండి



మహబూబ్ నగర్, జనవరి 2: విద్యారంగంలో మహబూబ్ నగర్ రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా ఉండాలన్న ఉద్దేశంతో ఎన్నో చేశామని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ విద్యా నిధిని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పేరున బ్యాంక్ అకౌంట్ కూడా ఓపెన్ చేసినట్లు చెప్పారు. విద్యార్థులు అనేక విషయాల్లో రాణించేందుకు తక్షణమే ఆర్థిక సాయం కోసం ఇది పని చేస్తుందన్నారు. దీనికి ఎవరైనా సాయం చేయవచ్చని.. నేరుగా అకౌంట్‌కు డబ్బులు వేయవచ్చాన్నారు. "మన జిల్లా విద్యాపరంగా.. ఉపాధి పరంగా ఎంతో వెనకబడింది.. పేరుకు లిటరసీ పెరిగినా.. ఉపాధి పరంగా వెనకబడింది" అని అన్నారు. గతంలోనే డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇచ్చామన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతీ రెండు వార్డులకు ఓ లర్నింగ్ సెంటర్ పెడతామన్నారు. అక్కడే ఉన్నత చదువులు చదివిన వారితో కోచింగ్ ఇప్పిస్తామన్నారు.

నా వేతనం నుంచి ప్రతీ నెలా లక్ష రూపాయలు విద్యానిధికి డొనేట్ చేస్తా.. ఇలా నేను యాభై లక్షలు సమకూరుస్తా. నాకు శాల్స్ బదులుగా.. విద్యానిధికి డొనేట్ చేయండి. నా లక్ష్యం ప్రతీ ఏడూ రెండు కోట్ల రూపాయల నిధిని సమకూర్చాలని" అని వెల్లడించారు. తద్వారా విద్యకు సంబంధించిన ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం ఈ నిధిని ఖర్చు చేస్తామన్నారు. వేల మంది విద్యార్థులకు ఓ దారి చూపాలన్నదే లక్ష్యమన్నారు. ఇక్కడి మేధావులను అభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని కూడా ఈ ప్రక్రియ తీసుకున్నామన్నారు. "రేపు నా పుట్టిన రోజున ఎలాంటి ఫ్లెక్సీ కట్టొద్దు.. దానికి అయ్యే ఖర్చు విద్యానిధికి విరాళంగా ఇవ్వండి" అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నేతలు, కార్యకర్తలు, అభిమానులను కోరారు.

## కేటీఆర్ తప్పు చేశారు...

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్: పాన్ ఇండియా స్టార్ పుష్ప(అల్లు అర్జున్) అరెస్ట్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాన్ ఇండియా నాయకుడు అయ్యారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కొందరు ముఖ్యమంత్రులు అవినీతి చేసి అందరికీ తెలిస్తే... సీఎం రేవంత్ సాహసోపేత నిర్ణయాలు తీసుకొని అందరికీ తెలిశారని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పటికే పలురకాల స్టేట్‌మెంట్స్ ఇచ్చారన్నారు. ఈ కేసులో కేటీఆర్ నిర్దోషి కావాలని కోరుకుంటున్నామని... కానీ ఆయన తప్పు చేశారని తేలిందన్నారు. నోటిమాటగా చెప్పిన విషయాలను అధికారులు సీరియస్‌గా తీసుకోవద్దని చెప్పారు. త్రిబుల్ ఆర్ ప్రాజెక్టుపై కేటీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గూరించి వివరించామన్నారు. అప్పుల రాష్ట్రంలో ట్రిబుల్ ఆర్ లాంటి ప్రాజెక్టు గుదిబండగా కాకుండా ఉండేందుకు కొన్ని సలహాలు ఇచ్చారని చెప్పారు.

దోచుకునే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని తెలిపారు. దోచుకునే అలవాటు, దాచుకునే అలవాటు, చేసిన తప్పుల నుంచి తప్పించుకునే అలవాటు తమకు లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ప్రతి ప్రాజెక్టు అంచనా పెంచారన్నారు. బాధ్యతగా లేని ప్రతిపక్షం రాష్ట్రంలో ఉండటం ప్రభుత్వం, ప్రజలకు మంచిది కాదని చెప్పారు. ప్రతిపక్షాలు పాలకులకు సరైన దారి చూపించాలన్నారు. పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నేతలు బురదజల్లాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇచ్చినా సైలెంట్‌గా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. కేటీఆర్, కవిత, హరీష్‌రావు ఇప్పటికైనా మంచి ప్రతిపక్షాన్ని తయారు చేసుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు రైతు భరోసాపై రైతులను గందరగోళానికి గురి చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మల్టిపుల్ విండోస్ సిస్టం అయిందన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కలసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించారన్నారు. ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును మొత్తం కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని కోరామని చెప్పారు.

ఈ ప్రాజెక్ట్ కోసం ముందు ల్యాండ్ సేకరించాలని కేంద్ర మంత్రి తమకు సూచించారన్నారు. ఇష్టా రీతిన ప్రాజెక్టు కాస్ట్ పెంచారు కాబట్టే రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులో రూ.12 వేల అవినీతి జరిగిందని కేటీఆర్ అంటున్నారన్నారు. కేసీఆర్ ఎలాగూ బయటకు రారని.. హరీష్ రావు, కేటీఆర్, కవిత వెళ్లి అయినా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తే మంచిదని సూచించారు. 2025లో అయినా బీఆర్ఎస్ నేతలకు జ్ఞానోదయం కలగాలన్నారు. రైతు భరోసా విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. కేసీఆర్ అనాలోచిత నిర్ణయం వల్ల రైతు బంధులో రూ.22 వేల కోట్లు అనర్హులకు ఇచ్చారన్నారు. ఈ ఫార్ములా కేసులో కేటీఆర్ రోజుకో మాట మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై కేటీఆర్ మాటమారుస్తున్నారని ధ్వజమెత్తారు. ఒకరోజు తనకు సంబంధం లేదు అంటాడు... మరోక రోజు అధికారులకు సంబంధం లేదు అంతా తానే చేశానని అంటారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

# గిరిజన సంక్షేమానికి కృషి చేయాలి..

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ :**
ఆదివాసి గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు మరియు గిరిజన పిల్లల విద్యాభివృద్ధి కొరకు అహర్నిశలు పనిచేయుచున్న మనం వారి సంక్షేమానికి కట్టుబడి ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి వారి మన్ననలు పొందినప్పుడే వారి జీవితానికి మార్గదర్శకులుగా అవుతామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఐటీడీఏ యూనిట్ అధికారులు, హెచ్ఎంలు, వార్డెన్లు సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం యూనిట్ అధికారులు, హెచ్ఎంలు, వార్డెన్లు, సిబ్బంది యొక్క శుభాకాంక్షలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ మారు మూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల గిరిజనుల సంక్షేమం కొరకు ఐటిడిఏలు మరియు గిరిజనవిద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు,ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలు నెలకొల్పడం జరిగిందని, వారి సంక్షేమం కొరకు పనిచేస్తున్న మనం వారికి చెందవలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేయాలని, అలాగే గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు పని చేస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యను బోధించేలా చూసి పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు వచ్చేలా చూడాలని, గత సంవత్సరం చేసిన అభివృద్ధి పనులు ఈ సంవత్సరం ఒక లక్ష్యం పెట్టుకొని ప్రతి నిరుపేదలైన గిరిజనులకు అందించడానికి మన వంతు కృషి చేయాలని, వారికి చెందవలసిన వనరులు ఏవి వృథా కాకుండా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా అందే విధంగా ప్రతి యూనిట్ అధికారి వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి ఫలాలు తప్పనిసరిగా గిరిజనుల చెంతకు చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గిరిజనులు వారి పనుల నిమిత్తం ఐటిడిఏ కార్యాలయానికి వచ్చినప్పుడు ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వారిని పలకరించి వారికి



కావలసిన పనులు చేసి వారి యొక్క అభినందనలు పొందాలని ఆయన తెలుపుతూ యూనిటీ అధికారులకు ,సిబ్బందికి మరి ఒకసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో రాంబాబు,ఏడి అగ్రికల్చర్ భాస్కరన్,ఏసీఎంవో రమణయ్య, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఆర్ సి ఓ (గురుకులం) నాగార్జున రావు,మరియు ఏటీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.స

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాడాలి.

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జ్యోతి.**
**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.**
**ఐద్వా జిల్లా అధ్యక్షులు డి .సీతాలక్ష్మి..**
**ఐద్వా ఆధ్వర్యంలో క్రాంతి విద్యాలయంలో డిబేట్ కాంపిటీషన్**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ :**
సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జ్యోతి అన్నారు.సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్రాంతి విశ్వవిద్యాలయం నందు మహిళల విద్య-సావిత్రిబాయి పూలే కృషి అంశంపై డిబేట్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్లో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి, మాట్లాడుతూ మహిళలకు విద్యా అవసరం యొక్క ప్రాధాన్యతను గమనించిన సావిత్రిబాయి పూలే అనేక అవమానాలు భరించి మహిళకు విద్య నేర్పించేందుకు కృషి చేసిందని, ఆనాడు ఉన్న మూఢాచారాలకు, బాల్యవివాహాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఆమె తన భర్త జ్యోతిబాయ్ పూలేతో కలిసి సంస్కరణ ఉద్యమంలో పాల్గొన్నదని అన్నారు. ఆమె కుల వ్యవక్షతకు వ్యతిరేకంగా, మహిళ హక్కుల కోసం తన తుది శ్వాస వరకు పోరాడిందని అన్నారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

**అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి- ఐద్వా జిల్లా అధ్యక్షులు డి. సీతాలక్ష్మి....**



అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కమిటీ నిర్వహించిన డెబిట్ కాంపిటీషన్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి. సీతాలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. నేడు విద్య అనేక కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో మహిళలు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.. సమాజాభివృద్ధిలో మహిళల విద్య కీలకమైనదని ఆమె అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం చేస్తున్న కృషికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ నాదెళ్ల లీలావతి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, ఏ. జె. గౌతమి, ఎర్రం శెట్టి పూర్ణిమ దేవి గడ్డం నాగలక్ష్మి, డి .అశ్విత తదితరులు పాల్గొన్నారు. డెబిట్ కాంపిటీషన్ కు న్యాయ నిర్ణీతలుగా పూర్ణిమ, గౌతమీలు వ్యవహరించారు. కాంపిటేషన్లో విజేతలుగా నిలిచిన వారికి ఐద్వా పట్టణ కమిటీ తరపున షీల్డ్ లు బహుకరించడం జరిగింది.

# నెహ్రూ కప్ లో భద్రాద్రి స్పోర్ట్స్, డార్క్ లెవెన్ జట్ల విజయం

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ :**
జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి స్మారక ప్రైజ్ మనీ నెహ్రు కప్ టోర్నమెంట్ లోభాగంగా గురువారం నాడు జరిగిన పోటీలలో భద్రాద్రి స్పోర్ట్స్. భద్రాచలం. డార్క్ లేవన్ కొత్తగూడెం జట్లు విజయం సాధించాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన గని లెవెన్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 93 పరుగులు చేసి అంతా అవుట్ అయ్యారు. 94 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాద్రి స్పోర్ట్స్ జట్టు 13 ఓవర్లలో 95 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ జట్టులోని రాకేష్ 33 పరుగులు, సురేష్ 14 పరుగులు సాధించారు. భద్రాద్రి స్పోర్ట్స్ జట్టులోని సాయి వరుణ్ మూడు ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయడంతో అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేశారు. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ని ప్రముఖ వ్యాపారవేత్త కే ఎస్ ఆర్ మార్ట్ అధినేత నాగరాజు అందించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో కొత్తపేట జట్టుపై డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన డార్క్ లెవెన్ జట్టు 19 ఓవర్లలో 132 పరుగులు చేశారు. ఈ జట్టులోని గోపి 33 బంతుల్లో 48 పరుగులు, పవన్ 29 పరుగులు సాధించారు. 133



పరుగుల విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన కొత్తపేట జట్టు ఇప్పుడంటే కుదరలేదు 16 ఓవర్లలో 95 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. ఈ మ్యాచ్లో మూడు వికెట్లు తీసిన శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.కె అజీమ్ అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమల్ల వెంకట బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్లు అమలు చేయాలి

**జిసిసి హమాలీ కార్మికుల మెరుపు సమ్మె**
**సమ్మెను ప్రారంభించిన సిఐటియు పట్టణ ఇన్చార్జి నాయకులు గడ్డం స్వామి**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ :**
అక్టోబర్ 2024 లో జరిగిన జిసిసి సివిల్ సప్లై రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన సమ్మెను సిఐటియు పట్టణ ఇంచార్జ్ నాయకులు గడ్డం స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై మరియు జీ సి సి హమాలీ కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల విషయమై గత మూడు నెలల క్రితం 20 24 అక్టోబర్ 3 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో సివిల్ సప్లై కమిషనర్ మరియు అధికారులు చర్చలు జరిపి పాత రేట్ల కంటే అదనంగా మూడు రూపాయలు దిగుమతి, ఎగుమతి రేట్లు పెంచడం జరిగిందని, పెంచిన రేట్లను 20 24 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియల్స్ తో కలిపి చెల్లిస్తామని సివిల్ సప్లై అధికారులు హామీ ఇచ్చారు. కానీ నేటికి ఒప్పందం అమలు కాకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఒప్పందం జరిగి మూడు నెలలు కావస్తున్న నేటికీ పెరిగిన రేట్లకు సంబంధించిన జీవోను అధికారులు విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు. గతంలో అనేక సందర్భాల్లో ఒప్పందాలు జరిగిన వెంటనే జీవో విడుదల చేసే వారని, కానీ ఒప్పందం జరిగి మూడు



నెలల గడుస్తున్న జీవో విడుదల చేయకపోవడం సరైనది కాదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం హమాలీల రేట్ల పెంపు జీవోను విడుదల చేసి 20 24 జనవరి నుండి ఏరియర్స్ కు బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ఎస్ అజయ్ కుమార్ ,ఆర్ రాములు, పాల్గొనగా ఈరోజు సమ్మెలో జిసిసి హమాలీలు సుబ్రహ్మణ్యం, ప్రసాదు, శేషు, లోకేష్, రామారావు, ముత్తయ్య పాల్గొన్నారు.

# వరాహతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ :**



శ్రీ సీతారామచంద్ర స్వామివారి వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా 3వ రోజు గురువారం స్వామివారు వరాహావతారంలో ముస్తాబై భక్తులకు దర్శనమిచ్చారు. వరాహావతార రూపుడైన స్వామివారిని ఆలయ గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ మాడ వీధుల గుండా ఊరేగింపుగా మిథిలా స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్దకు తీసుకువచ్చి భక్తులు దర్శనం కోసం ఉంచారు. మిధున స్టేడియంలో వరాహతారంలో దర్శనమిచ్చిన రామయ్యను వేలాదిమంది భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**వరాహవతారం విశిష్టత...**
ప్రజా సృష్టి చేద్దామన్న స్వయంభువుని, బ్రహ్మదుల మొరవిన్న నారాయణుడు నీటిలో మునిగివున్న భూమిని పైకి తీయడానికి వారాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకి ఎత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన లోక కంతకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ వరాహావతారం చూడడం వలన ఆ బాధల నుండి విముక్తి పొందుతారని విశ్వాసం.

# కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది..

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కృషి అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా మంత్రి పొంగులేటిని ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. తొలుత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ నాయకుడు చీకటి కార్తీక్ కి సూచించారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా రండి

**పీవో బి. రాహుల్ కి ఈవో రమాదేవి తరపున డిఈ రవీందర్ ఆహ్వానం**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ :**
జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి తరపున డిఈ రవీందర్ గురువారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని పీవో ఛాంబర్ లో ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు ఐటీడీఏ పీవోకు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఐటీడీఏ పీవో భద్రాచలం ఆలయ డి ఈ మరియు అర్చక స్వాములను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని అన్నారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు.







# ప్రతి ఒక్కరి ఆశ...ఆకాంక్ష నెరవేరాలి..

**నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలి..**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**క్యాంపు కార్యాలయంలో నూతన సందడి.**

**ఖమ్మం/తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**

ప్రతి ఒక్కరి ఆశ.... ఆకాంక్ష నెరవేరాలని, అందరీ జీవితాల్లో నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని దేవుణ్ణి కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సందడి నెలకొంది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సహా ఇతర జిల్లా ఉన్నతాధికారులు, కిందిస్థాయి అధికారులు, వివిధ హెరీదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, రాజకీయ, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మంత్రిని కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు మీడియా సంస్థలు, సంఘాలు, వ్యాపార సంస్థలకు చెందిన డైరీలను, క్యాలండర్ లను పొంగులేటి ఆవిష్కరించారు.





## సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ :**
జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో నూతన సంవత్సరం తొలిగురువారాన్ని పురస్కరించుకొని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత మరియు శ్రీ భద్రాచలం షిర్డీ సాయి బాబా సేవ సమితి ఆలయ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు మాగంటి సూర్యం పేరున వారి కుమారులు మాగంటి ప్రసాద్, మాగంటి రమేష్ బాబు అన్నదానం జరిపారు. ఉదయం బాబా వారికి అభిషేకం అర్చన జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. అష్టోత్తర నామార్చనలు జరిపారు. మధ్యాహ్నం అన్నదానంలో వెయ్యిమంది భక్తులు స్వాములు పాల్గొన్నారని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. మరియు సరోజినీ వృద్ధ ఆశ్రమంలోని 120 మంది వృద్ధులకు కూడా భోజనాన్ని సూర్యం పేరున అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు..

### ఏఎస్పీ విక్రాంత్ సింగ్





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ :**
చైనా మాంజా వినియోగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని, భద్రాచలం డివిజన్ పరిధిలో ఎవరైన విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ హెచ్చరించారు. భద్రాచలం డివిజన్ పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చైనా మాంజా కారణంగా పక్షులు, ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందని, ప్రాణాలు సైతం పోయే అవకాశం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. చైనా మాంజా ను గాజు పిండి, ప్రమాదకరమైన రసాయనాలతో తయారు చేస్తారు , ఈ మాంజా అత్యంత ప్రమాదకరమైనది కాబట్టే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైనా మాంజాను నిషేధించింది అని, దీనిని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం డివిజన్ పరిధిలో ఎవరైనా చైనా మాంజా అమ్మితే వారి పై చట్ట పరంగా కేసులు నమోదు చేసి జైలు కి పంపించి, జరిమానా కూడా విధిస్తామని జరుగుతుందని ఆయన తెలిపారు.

## నేడు ఖమ్మం కు డాక్టర్ కే ఏ పాల్ రాక..

### సర్పంచ్‌లు మేధావులతో ఆత్మీయ సదస్సు. మీడియాతో ముఖాముఖి..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**
ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ రేపు ఖమ్మం రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సదస్సులను నిర్వహిస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్లు చెపడుతూ ఇప్పటికే పలు
జిల్లాలలో సమావేశాలను పూర్తి చేశారు. ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం సర్పంచులు, మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ సామాజికవర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## హమాలీల సమస్యలను పరిష్కరించాలి.

### సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి మల్లికార్జునరావు.

**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 2/ అక్షరం న్యూస్:-**
హమాలి కార్మికుల సమస్య లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సిపిఐ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో హమా లీలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని జిసిసి గోదాం వద్ద నిర్వహి స్తున్న సమ్మె శిబిరాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. అక్టోబర్ నెలలో పౌరసరఫరాల కమీషనర్ తో నిర్వహించిన చర్చల్లో హమాలీ లకు క్వింటాకు ఎగుమతి,దిగుమతికి 29 రూపా యలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించి నట్లు తెలిపారు. ప్రభుత్వం పెంచిన ధరల జీవో విడుదల చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త ధర్నా చేపట్ట వలసి వచ్చిందని అన్నారు. ప్రభుత్వ ఒప్పందం ప్రకారం పౌరసర ఫరాల కార్మికులకు,స్వీపర్లకు జీవన, ఆరోగ్య భద్రతను కల్పించాలని అన్నారు. 10 లక్షల ఆరోగ్య భీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించాలని అన్నారు. పెంచిన ధర లకు అనుగుణంగా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కట్ల రాజు, రాంబాబు,సోమరాజు,రామకృష్ణ,వెంకటేశ్వర్లు, గిరిబాబు తదితర కార్మికులు పాల్గొన్నారు.




# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి..**
**జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు...**





ఖమ్మం /తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)

నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు.
గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి కేకును కట్ చేసారు.
ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం లో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.
నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, అభివృద్ధి చర్యలు, జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.
నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు కొంత సమయం నడవాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు శారీరక వ్యాయామం చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను పక్కాగా పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కగా నిర్వహించుకోవాలని ప్రణాళికా బద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**



**ఖమ్మం /తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**
మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది..





**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం/తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (%ఖఔజీ%) 2025 మీడియా డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ ఎస్. హరీష్, దేవులపల్లి అమర్, ఐజేయు మాజీ అధ్యక్షులు, కే.విరాహత్ అలీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, కె.రాంనారాయణ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి, ఐజేయు, కె. సత్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఐజేయు, కల్కూరి రాములు, ఉప ప్రధాన కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, కె. శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, యం. వెంకట్ రెడ్డి, కోశాధికారి, టీయుడబ్ల్యూజే, ఏ. రాజేష్, బి. కిరణ్, గౌస్ మోహియుద్దీన్, అనీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, టీయుడబ్ల్యూజే, హెచ్.యూ.జే. అధ్యక్షులు, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి గురువారం గృహ నిర్మాణ, సమాచార, స్టాంప్స్ %ూ% రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు మంత్రి కి శుభాకాంక్షలను తెలియజేశారు.
స్టాంప్స్ %ూ% రిజిస్ట్రేషన్ ఐ.జి. శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్. హరీష్ తదితర ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాహన పత్రాలను పరిశీలించిన ఎస్సై రాజ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక,జనవరి02(అక్షరంన్యూస్:**

రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించి, వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ వాహనదారులను హెచ్చరించారు. గురువారం ఎటూరునగరం నుండి మణుగూరు ప్రధాన రహదారిపై బి టీ పీ ఎస్ ఎదురుగా వాహన తనికీలు చేపట్టారు.
రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాలపై అధిక శబ్దంతో వాహనదారులను ఇబ్బంది పెడుతున్న, వారిని నిరోధించి వారిపై తక్షణ చర్యలకు ఉపక్రమించారు, ఎస్సై రాజ్ కుమార్. బుల్లెట్ బైక్ సైలెన్సర్ మార్చి జాతీయ రహదారిపై వాహన దారులను భయబ్రాంతులకు గురి చేయడమే కాకుండా ధ్వని కాలుష్యం చేస్తూ ప్రమాదకరంగా బైక్ నడుపుతూ ఇతర వాహనదారులను ఇబ్బంది కి గురిచేస్తున్న, వాహనదారులను, బీ టి పి ఎస్ పవర్ ప్లాంట్ వద్ద ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు, జరిమానాలు విధించడం జరిగింది. వాహనదారుల నుండి వాహనాలకు సంబందిత పత్రాలను తనిఖీ చేసి లైసెన్సు హెల్మెట్ లేనటువంటి వాహనాలకు జరిమానాలు విధించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని లేని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతాయని, హెల్మెట్ తప్పని సరిగా వుండాలని ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్,పోలీసులు పాల్గొన్నారు.



# మెస్ చార్జీలు పెంచిన వంటలలో మార్పురాక ఇంటి నుండే బాక్సులు



**మద్నూర్ / జనవరి 02 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు వారికి వసతి గృహాలలో నాణ్యమైన భోజనాలు అందాలని మెస్ ఛార్జిల పెంపుతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ఉన్నత అధికారుల ద్వారా ప్రతి నెల పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశాలు జారిచేయడం జరిగింది. మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఉన్నటువంటి మోడల్ (ఆదర్శ ) పాఠశాలను తహసీల్దార్ ముజిబ్ పర్యవేక్షణ చేయడం జరిగింది.. మోడల్ స్కూల్ లో ఉన్నటువంటి వంట గది, హాస్టల్ పరిసరాలు పరిశుభ్రత పాఠశాల గదులను పర్శిలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం విద్యార్థుల యొక్క వరుస క్రమంలో కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు వంటలు చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని కోరారు. తహసీల్దార్ కూర్చున్న మధ్యాహ్న భోజనం వరుస క్రమంలో విద్యార్థులు అధిక శాతం ఇంటి నుండి బాక్స్ లలో తెచ్చుకున్న అన్నం తింటున్న దృశ్యాలు ఎక్కువగా కనబడ్డాయి. మెనూర్ మోడల్ పాఠశాలలో వంటలు సరిగా చేయడం లేకపోవడం మూలంగా విద్యార్థులు మధ్యాహ్నం పస్తులు ఉన్నవాటి కంటే స్వయంగా ఇంటి నుండే బాక్సులలో అన్నం తీసుకోవచ్చి ఆకలిని తీర్చుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం విద్యార్థులకు మంచి నాణ్యమైన, రుచికరమైనా భోజనాలు అందించాలని మెస్ చార్జీలు పెంచిన మోడల్ స్కూల్ తో పాటు అన్య పాఠశాలలో భోజనాలు నామ మాత్రాకంగా వండి భోజనాలు పెట్టడం తో విద్యార్థులు ఆకలిని అలమటిస్తూ కడుపుకు తినక పస్తులు ఉన్నట్టు విద్యార్థుల తెలియజేయడం జరుగుతుంది. స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా ఉన్నత అధికారులు విద్యార్థులు ఇంటి నుండి బాక్సులలో అన్నం తీసుకోరాకుండా అరికట్టాలని మండల ప్రజలు కోర్తున్నారు. ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత మధ్యాహ్న భోజనాలు మెస్ చార్జీలు పెంచడం తో రుచికరమైనా వంటలు చేసి విద్యార్థులకు ఆకలి తీర్చాలని మండల ప్రజలు కోర్తున్నారు. స్థానిక తహసీల్దార్ ముజిబ్ కు మోడల్ పాఠశాలలో ఇంటి నుండి బాక్సులలో తెచ్చుకొని తింటున్న విషయం దృష్టికి తీసుకోవెల్లగా విద్యార్థులు ఇంటి నుండి భాక్సులు తేకుండా ప్రిన్సిపాల్ ద్వారా అరికట్టి మోడల్ స్కూల్ లో రుచికరమైన వంటలు విద్యార్థులకు అందె విధంగా మార్పు తీసుకోరావడం జరుగుతుందని తెలిపారు. మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా ఇంటి నుండి తీస్కోవచ్చే బాక్సులను నియంత్రించి విద్యార్థులకు మంచి భోజనాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన... జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్





**ఖమ్మం/ వైరా జనవరి 2 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో రెవిన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ని మ్యాదా పూర్వకముగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను, పసుపులేటి సంతోష్, పాపగంటి చిన్న బాబు, దూరి అశోక్, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కరివేద అప్పారావు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం..

**కరివేద వెంకటేశ్వరరావు(కెవి) కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ..**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 2 ( అక్షరంన్యూస్)**



మధిర పట్టణ ప్రముఖులు, సుశీల విద్యా సంస్థల అధినేత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరివేద వెంకటేశ్వరరావు మరియు ఎర్రుపాలెం మండల మాజీ ఎంపీపీ చావా అరుణ తండ్రి కరివేద అప్పారావు మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. కరివేద వెంకటేశ్వరరావు(కెవి) తో ఫోన్లో మాట్లాడిన నామ నాగేశ్వరరావు వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అప్పారావు ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీఎం , డిప్యూటీ సీఎం మంత్రుల పేస్ మాస్క్ లతో ర్యాలీ..



**ఖమ్మం/తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**

తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి హనుమకొండలో ఇచ్చిన హామి మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగుల క్రమబద్ధీకరణ అమలు కై అన్ని జిల్లాలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సమగ్ర శిక్షా - నిరవధిక సమ్మె లో భాగంగా గురువారం ఖమ్మం నగరం ప్రేవిలియన్ గ్రౌండ్ నుండి సీఎం రేవంతి రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు సీతక్క , శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , తుమ్మల నాగేశ్వరా రావు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి ల ఫేస్ మాస్కులు ధరించి పాత బస్టాండు , వైరా రోడ్డు , జడ్పీ సెంటర్ , ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా ఐటి హబ్ బస్టాండ్ వరకు నినాదాలు చేసుకుంటూ సుమారు 350 నుండి 400 మంది దాకా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు 23వ రోజు భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో యూనియన్ మెంబెర్స్ ఉమెన్స్ ప్రెసిడెంట్ ఎం.విజయ లక్ష్మి , సెక్రటరీ లచ్చిరాం కృష్ణ ప్రసాద్ , కే.అనిల్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్ , సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు .

## సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు భేటీ



**మద్నూర్ / జనవరి 02(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని వారి నివాసానికి వెళ్లి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు, సమస్యలను ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సీఎం గారి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన శాసనసభ్యులు భూక్యా మురళీ నాయక్



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 2.**

మినరల్ వాటర్ ప్లాంట్లు ను శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ప్రారంభించారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని బైపాస్ రోడ్డు తాళ్ల పెట్రోల్ బంక్ ఎదుట న్యూ మంజీర ప్యూరిటైర్ డ్రింకింగ్ %ఢ% కూలింగ్ వాటర్ ప్లాంట్ ను శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ప్రారంభించారు.అనంతరం వాటర్ ట్యాంక్ ఆటోను ప్రారంభించరు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దేవరం ప్రకాశ్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్నపు సోమయ్య, సీపీఎం జిల్లా నాయకులు సాధుల శ్రీనివాస్ వార్డు కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, మైనార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంఘాల పోరాటంతోనే ఉపాధ్యాయులు వచ్చారు.



**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 2/అక్షరం న్యూస్:-**

ఆదివాసీ సంఘాల నాయకుల పోరాటం ఫలి తంగానే కలిపాక,ముత్తారం పాఠశాలలకు ఉపాధ్యాయులు వచ్చారని ఆయా గ్రామాల ఆదివా సులు తెలిపారు.ఉపాధ్యాయులు లేక నాలుగు నెలలు పాఠశాలలు మూత పడ్డాయన్నారు.ఉపాధ్యాయులను నియమించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నియమించలేదన్నారు.పాఠాలు చెప్పే వారు లేక మా బిడ్డలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యం వల్ల మా బిడ్డలకు అన్యాయం జరిగిందన్నారు.ఆదివాసీ సంఘాల నాయకులు మా గ్రామాలకు వచ్చి అధికారులతో మాట్లాడడం వల్లనే డిసెంబర్ 30 నుండి పాఠశాలకు ఉపాధ్యాయులు వస్తున్నా రని ఆనందం వ్యక్తంచేశారు.గురువారం ఆది వాసీ నాయకులు ఉయిక శంకర్,పూనెం సాయి, కొర్స నర్సింహామూర్తిలు కలిపాక,ముత్తారం గ్రా మాలను సందర్శించడంతో గ్రామస్తులు వారికి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆదివాసీ సంఘాలు పోరాటాలు చేస్తేనే ఉపాధ్యాయులను నియ మించడం జరిగిందన్నారు.ప్రజలు,సంఘాలు పోరాటాలు చేస్తేనే ఉపాధ్యాయులను నియమి స్తారా అని అధికారులను ప్రశ్నించారు.మారు మూల ఏజెన్సీ గ్రా మాల్లో విద్యావ్యవస్థను పటిష్టం చేసే బాధ్యత ప్రాజెక్ట్ అధికారికి లేదా అని అన్నారు. బోధించే వారు లేక విద్యార్థులు నష్ట పోతూ ఉంటే పట్టించుకోక పోవడం అన్యా యం అన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు సౌకర్యాల కొరకు మారుమూల గ్రామానికి వెళ్లడానికి అయిష్టత చూపుతున్నారని ఆరోపిం చారు.ఏజెన్సీలో విద్యను పటిష్టం చేయడానికి ఉపాధ్యా యుల సహకారం అవసరమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏ మారు మూల గ్రామానికి బదిలీ చేసిన వెళ్లి పనిచేయడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు.ఇకనైనా అధికారులు ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించి జిపిఎస్ పాఠశాలలో శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయుల నియమించాలని కోరారు.

## నూరేండ్ల నా ఊరు గేయ కావ్యంలో పాల్గొనడానికి కళాకారులు సిద్ధం కావాలి....

**-ప్రజా గాయకులు సిద్దెల హుస్సేన్...**




**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, జనవరి02(అక్షరం న్యూస్):**

ప్రముఖ సినీగేయ రచయిత, వాగ్గేయకారుడు ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్ రచించిన "నూరేళ్ల నా ఊరు"గేయ కావ్యం 243 చరణాలతో 243 మంది గాయని%ఢ%గాయకుల చేత పాడించాలనే సంకల్పం తో కళాకారుల ఎంపిక ఫిబ్రవరి 4వ తేదిన, శనివారం ఉదయం 9:00 గంటల నుండి ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనం అందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ప్రముఖ ప్రజా గాయకుడు రచయిత సిద్దెల హుస్సేన్ గురువారం పత్రికా సమావేశంలో తెలియజేశారు.అనంతరం పెద్ద ఎత్తున ఆవిష్కరణ కార్యక్రమం పాట ప్రదర్శన ఉంటుందని ఇందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మట్టి గొంతులను వెలికి తీసి ఈ పాటలో భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో,నూరేండ్ల ఊరు ఎట్లుండెను, ఆనాటి ప్రజల జీవన స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో,సమాజం ప్రస్తుతం ఎంత మార్పు జరిగిందో, మనుషుల్లో వచ్చినటువంటి మార్పుని మానసిక పరిస్థితులను గురించి విపులంగా విశదీకరించి కవితాత్మకంగా రాసిన సుదీర్ఘ గేయ కావ్యం పాడడం కోసం కళాకారులను ఎంపిక చేయడం నిజంగా సంతోషించదగినటువంటి విషయం అని సిద్దెల హుస్సేన్ తెలిపారు,ఇంత గొప్ప కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కళాకారులు భాగస్వామ్యం అవ్వడం అనేది మనకు దక్కిన వరంగా భావిస్తూ మన ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని కళాకారులు ఎవరైనా సరే తమకు నచ్చిన పాటను పాడి వరంగల్ శ్రీనన్నను మెప్పించి ఈ 243 చరణాల పాటలో భాగస్వామ్యం అవ్వడానికి అవకాశం పొందాలని,అనే విషయాన్ని తెలియజేస్తూ మనం పాడే పాటలకు న్యాయ నిర్ణేత గా "నూరేళ్ళ నా ఊరు" గేయకావ్య రచయిత వరంగల్ శ్రీను పాల్గొంటారు,కాబట్టి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను.ఇది ఉమ్మడి ఖమ్మం



జిల్లాల్లోని కళాకారులకు గొప్ప సదవకాశంగా భావించి పెద్ద ఎత్తున ఈ గాయని గాయకుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొని మీ మీ ప్రతిభను వెలికి తీసే విధంగా పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని, ఎంపిక కార్యక్రమంలో పాల్గొనే కళాకారులకు భోజనం వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దెల హుస్సేన్ తెలియజేశారు.

## ఆత్మగౌరవ పోరాటమే- భీమా కోరేగావ్ యుద్ధం

**పోరాట వీరుల విజయ గాథలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి**
**బీమా కోరేగావ్ యుద్ధ స్ఫూర్తితో ముందుకు సాగాలి**
**సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్**

**జ్యోతి నగర్ఎన్టిపిసి, జనవరి 2: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దళితుల ఆత్మ గౌరవ పోరాటమే బీమా కోరేగావ్ యుద్ధమని, పోరాట వీరుల విజయ గాథలను కేంద్ర పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, భీమా కోరేగావ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. బుధవారం హైదరాబాదులో సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో బీమా కోరేగావ్ 207 వ శౌర్య విజయ దివాస్ ను ఘనంగా నిర్వహించారు. . సెక్రటేరియట్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన మహర్ అమరవీరుల స్థూపం వరకు నిర్వహించిన కవాతు ప్రదర్శనలో వారు పాల్గొన్నారు. అనంతరం మహర్ అమరవీరుల స్థూపం వద్ద పూలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రమీల నగేష్ మాట్లాడుతూజ్యంల్లో రాజ్యంలో మహర్లు అంటరానితనంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్న కాలంలో ఈస్ట్ ఇండియా కంపెనీలో 500 మంది సైనికులు గా చేరి సుమారు 28వేల మంది పీష్వా సై న్యంతో విరోచిత పోరాటం చేసి ఓడించారని తెలిపారు. మహర్ల వీరత్వాన్ని గుర్తించిన బ్రిటీష్ అధికారులు కోరేగావ్ గ్రామం వద్ద
అమరవీరుల సూపం నిర్మించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ చీఫ్ అడ్వైజర్, శంకర్, రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ బౌద్ , మార్షల్ దుర్గం నగేష్, తెలంగాణలోని వివిధ జిల్లాల సమతా సైనికులు పెద్దపల్లి జిల్లా సైనికులు ముడి మడుగుల సురేష్, జిమ్మిడి అశోక్, చీమల ఆనంద్, చందనగిరి శివప్రసాద్,ఆత్రం హరీష్, చిలుముల ప్రశాంత్, దుర్గం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ధరావత్ గోపి మరణం పార్టీకి తీరని లోటు....

**సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ సంతాపం..**



**ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**

కానాపురం హవేలీ: టేకులపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సభ్యుడు ధరావత్ గోపి (21) గత కొంతకాలంగా అనారోగ్యం బారిన పడి గత రాత్రి 11 గంటల సమయంలో మరణించడం జరిగింది. గురువారం ఉదయం గోపి మృతదేహంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, వై విక్రమ్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హవేలీ కమిటీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు గోపి మృతదేహానికి నివాళులర్పించి మాట్లాడుతూ గోపి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని అతి చిన్న వయసులో అనారోగ్యం పాలై చనిపోవడం బాధాకరమని, గోపి కుటుంబ సభ్యులంతా పార్టీని అంటిపెట్టుకొని పనిచేసే వాళ్ళని, ఆ కుటుంబంలో గోపి తో పాటు ముగ్గురు పార్టీ సభ్యులు ఉండి పార్టీకి ఈ ప్రాంతంలో అండగా ఉంటున్నారని కొనియాడారు. గోపి తల్లి చిన్నతనంలోనే చనిపోతే అతని పెద్దమ్మ భూక్య సరస్వతి పెంచి పెద్ద చేసి వివాహం చేసిందని, భూక్యా సరస్వతి గతంలో కానాపురం హవేలీ పంచాయతీలో సిపిఎం పార్టీ తరపున వార్డు మెంబర్ గా కూడా పని చేశారని గుర్తు చేశారు. గోపి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, టేకులపల్లి గ్రామ సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరావు, పెద్ది నాగయ్య , పోతురాజు వెంకటి, భూక్య వెంకటేశ్వర్లు, మండల నాయకులు సత్తెనపల్లి శ్రీను, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, నల్లమల సత్యనారాయణ,వేదగిరి మురహరి, గ్రామ పెద్దలు చిలకల వెంకటేశ్వర్లు, పిన్నింటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ మండల పిఆర్ టి యు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ..



**ఖమ్మం/తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**
ఏనుకూరు మండలం పిఆర్ టి యు డైరీ ని మండల అభివృద్ధి అధికారి శ్రీ ఎస్ రమేష్ , క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారి హెచ్ శ్రీనివాస్ ఆవిష్కరించారని మండల పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రాజు, బి వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యా విషయాలలో ఏనుకూరు మండలాన్ని జిల్లాలో ప్రథమ మండలంగా ఉండేలా చూడాలని మండల ఉపాధ్యాయులందరినీ కోరి వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కే సైదయ్య, జిల్లా కార్యదర్శి మజీద్, రమేష్, సురేష్, ప్రవీణ్, కిరణ్, ప్రేమానందం, వీరయ్య, నరసింహారావు ,రాంబాబు ,కృష్ణవేణి, సులోచన, లత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరుడు కొండా సాంబయ్య మృతి ...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల కేంద్రంలో సిపిఎం సానుభూతిపరుడు కొండా సాంబయ్య మృతి చెందారు. మరణ వార్త తెలుసుకున్న పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు సాంబయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కొండా సాంబయ్య తన చిన్ననాటి నుండి సిపిఎం పార్టీ సభ్యుడిగా అన్నారుగూడెం గ్రామంలో పనిచేశారు. కొన్ని రోజులపాటు చంద్రుగొండ మండలంలో పనిచేసిన సందర్భంలో కూడా అక్కడ కాసాని ఐలయ్య నాయకత్వంలో పార్టీలో కొనసాగుతూ పార్టీకి విశేష సేవలు అందించారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి నష్టమని ఆయన ఆశయాలను కోసం పనిచేయటమే మనమందరం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు సాంబయ్య మృతదేహం పై పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య జండా కప్పి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్ రావు ముచ్చింతల చెన్నయ్య ముచ్చింతల కోటమ్మ తాళ్లూరి రాములు తిరువూరు పార్టీ సభ్యులు షేక్ జానిమియా పులి అనంతమ్మ ముచ్చింతల ఎల్లారావు, తదితరులు నివాళులర్పించారు.

## కృష్ణకుమారికి నివాళులర్పించిన బాధావత్ సైదులు నాయక్ ..

**ఖమ్మం/ వైరా జనవరి 2 (అక్షరంన్యూస్)**



ఖమ్మం పట్టణానికి చెందిన రిటైర్డ్ పంచాయతీ రాజ్ డిఈఈ తల్లపురెడ్డి కృష్ణారెడ్డి సతీమణి తల్లపురెడ్డి కృష్ణకుమారి ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దశదినకర్మ ఖమ్మంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఉప్పల్ చెలక మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నవయుగ ఫ్లెక్స్ , స్టూడియో..



**ఖమ్మం/ వైరా జనవరి 2 (అక్షరంన్యూస్)**
వైరాలో ఏర్పాటుచేసిన నవయుగ ఫ్లెక్స్ అండ్ స్టూడియో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవయుగ ఫ్లెక్స్ లో కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఏపూరి రాజారావు మాట్లాడుతూ 25 సంవత్సరాలు నవయుగ ఫ్లెక్స్ ను ఆరదరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అదే ఉత్సాహంతో మా నవయుగ ఫ్లెక్స్ అండ్ స్టూడియో అభివృద్ధికి మరింత చేయూతను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లెక్స్ నిర్వాహకులు రేచ్చర్ల నాగరాజు, పులి కృష్ణార్జునారావు, శేషగిరి, వెన్నపూస వీరారెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## 13 నెలలుగా అలవెన్స్ ఇవ్వడం లేదని టౌన్షిప్ వాటర్ సప్లై కార్మికులు నిరసన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి టౌన్ షిప్ లో వాటర్ సప్లై విభాగంలో పనిచేసన్న కాంటాక్ట్ కార్మికులకు పెరిగిన అలవెన్సులు ఇవ్వకపోవడంతో గురువారం నిరసనకు దిగారు. ఐఎన్టీయూసీ నాయకులు భూముల చందర్ ఆధ్వర్యంలో ఎస్టేట్ ఆఫీస్ వద్ద కాంట్రాక్టు కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. 13 నెలలుగా తమకు పెరిగిన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు బాబర్ సలీం భాష జోక్యం చేసుకొని సివిల్ ఏజీఎంతో మాట్లాడారు. దీంతో డ్యూటీ కి వెళ్ళిన తర్వాత కాంట్రాక్ట్ కార్మికులకు అక్కడే సూపర్వైజర్లు తమకేమీ తెలియదని చెప్పడంతో మళ్ళీ నిరసన దిగారు. ఈ విషయంలో అధికారులుతక్షణం. జోక్యం చేసుకొని న్యాయం చేయాలని, ఏ రియర్స్ కూడా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ.నరసయ్య. ఇట్లు భూముల చందర్ ప్రధాన కార్యదర్శ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సీఎం కాప్ అథ్లెటిక్స్ చంపియన్షిప్‌ను కైవసం చేసుకున్న బద్రాద్రి జిల్లా అథ్లెట్లు



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 2 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకం గా నిర్వహిస్తున్న సిఎం కప్ రాష్ట్ర అథ్లెటిక్స్ చంపియన్షిప్ , హన్మకొండ ,జవహర్లాల్ నెహ్రు స్టేడియం లో ముగిసాయి.. ఈ రాష్ట్ర స్థాయి పోటిలలో బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు
44 మంది ఫల్గుని 29 పతకాలు గేలుపొందారని ఇందులో 13 బంగరు పతకాలు ,5 రజిత పతకాలు ,11 కాంశ్య పతకాలు ఉన్నాయని ,అంతేకాక 86 పాయింట్లు సాధించి పతకాల పట్టికలో అగ్రస్ధానం లో నిలిచి భద్రాద్రి జిల్లా అథ్లెట్లు రాష్ట్ర సిఎం కప్ అథ్లెటిక్స్ చాంపియన్ లుగా నిలిచారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి. యుగంధర్ రెడ్డి కార్యదర్శి రాజెందర్ ప్రసాద లు ,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాదా కృష్ణ , జిల్లా కు చంపియన్షిప్ సాదించిన విజేతలను మరియు కోచ్ లు పి .నాగేందర్ ,మల్లికార్జున్ ,గిరిప్రసాద్ ,నరేశ్ ,శ్రీనివాస ,జె.నాగరాజు లను అభినందించారు . విజేతల వివరాలు ..కరకగూడెం కు చెందిన తోలెం శ్రీ తేజ ,లాంగ్ జంప్ మరియు రిలే లలో బంగరు పతకాలు ,హర్డిల్స్ లో రజిత పతకం గెలుపొందారు ,పాల్వంచ కు చెందిన ర్ .అభినయ నాయక్ హర్డిల్స్ లో బంగరు పతకం ,లాంగ్ జంపు లో రజిత పతకం ,భద్రచలం కు చెందిన సక్ .అఫ్రీన్ జవెలిన్ లో బంగరు పతకం బి.పృద్విక ,కిడ్స్ జవెలిన్ లో బంగరు పతకం ,కె.అశోక ,లాంగ్ జంపు లో బంగరు పతకం ,ఎం .శ్రీ విద్య దొర ,హర్డిల్స్ లో బంగరు పతకం ,లాంగ్ జంపు లో కాంశ్య పతకం ,సాయి అదిత్య ట్రైయాతలాన్ లో బంగరు పతకం ,కాచనపల్లి కి చెందిన వై .శృతి హాసన్ ట్రైయాతలాన్ లో బంగరు పతకం ,కొత్తగుడెం కు చెందిన జరుపుల దీక్షిత్ షాట్ పుట్ లో బంగరు పతకం ,ఎం.సింధు ,ఎం .అఖిల్ ,బి.గణేశ రిలే లో బంగరు పతకాలు ,ఈ.చందన 60 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,కె.మాన్విత ,షాట్ పుట్ లో రజిత పతకం ,పాయం మనొజ్ కుమార ,100 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,ఎం.సిందు 400 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,ఏ .వందన ,షాట్ పుట్ మరియు డిస్కస్ త్రో లో రెండు కాంశ్య పతకాలు ,సక్ .రియాజ్ పాషా ,షాట్ పుట్ లో కాంశ్య పతకం ,ఎం.అఖిల్ 3000 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,రుద్రంపూర్ కు చెందిన పి .స .అభిలాష్ 100 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,పాల్వంచ కు చెందిన ర్ .ప్రణయ నాయక్ ,హర్డిల్స్ లో కాంశ్య పతకం ,కాచనాపల్లి కి చెందిన బి.ప్రసన్న 600 మీటర్ల పరుగు పందెం లో కాంశ్య పతకం గేలుపొందారని తెలిపారు .

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### గ్రామాల్లో పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలి
### ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
### పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్





**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 02(అక్షరం న్యూస్):**
స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో గురువారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉండి, సమస్యలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అవగాహన కల్పించాలన్నారు. మండలంలో ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చడంలో పార్టీ కార్యకర్తలు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కేతిరి లక్ష్మారెడ్డి, జక్కుల అనిల్, గజ్జల రమేష్, బొల్లంపల్లి కాంతారావు, గజ్జల సురేష్, పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు, చిట్కూరి అనిల్, పచ్చునూరి కరుణాకర్, అంబాల రాజ్ కుమార్, వల్లెపు మహేందర్, నారగోని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ కళాశాల వీడియో ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించాలి...

### వీడియోలను నియంత్రించాలి.వార్డెన్ తదితరులను అరెస్టు చేయాలి ..ఏఐఎస్ఎఫ్ డిమాండ్ ...

**ఖమ్మం/ తల్లాడ జనవరి 2( అక్షరంన్యూస్)**



మేడ్చల్ సీ.ఎం.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలల గర్ల్స్ స్టూడెంట్స్ వీడియోలు ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. మేడ్చల్ సీవార్లో ఉన్న సి.ఎం.ఆర్.ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినీల బాత్రూమ్ లలో గత 3 నెలల నుండి స్పై కెమెరాలు పెట్టి అస్లీల వీడియోలు తీస్తున్నారు కళాశాలలో సౌకర్యాలు, ఫీజులు అక్రమాలు గురించి ప్రశ్నిస్తున్న విద్యార్థినిలను అట్టి వీడియోలు బయట పెడతామని బెదిరింపులు బ్లాక్మెయిల్ పాల్పడుతున్నారని అన్నారు ఈ చర్య సభ్య సమాజం తలదించుకునేలా ఉందని విమర్శించారు ఈ చర్యలను అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు ప్రితిరెడ్డి అనే వార్డెన్ గత 3 నెలలుగా 300 పైగా విద్యార్థీనిలను కెమెరాలతో చిత్రికరించారు. వాటిని తమ దగ్గర ఉంచుకోని ప్రశ్నిస్తున్న విద్యార్థీనిలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. ఈ అంశంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు యాజమాన్యం మల్లారెడ్డి, అతని తమ్ముడు గోపాల్ రెడ్డి పాత్ర పైన కూడా విచారణ జరిపించాలని, తక్షణమే వార్డెన్ ప్రితిరెడ్డిని, మల్లారెడ్డి, గోపాల్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు.
గతంలో ఈ కళాశాలలో అనేక ఫిర్యాదులు ఉన్నాయి. విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. అయినా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తగు చర్యలు తీసుకోకపోవడం వలన వీరి ఆగడాలు మరింత పెరిగిపోయాయి అన్నారు. లక్షలాది రూపాయలు ఫీజులు పెంచి సౌకర్యాలు కృంచకుండా, సరైన భోజనం. అందించకుండా అడిగిన విద్యార్థులను బెదిరింపులు చేస్తున్న ఈ యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలి.కోరారుమహిళా భద్రత గురించి చర్చ జరుగుతున్న ఈ సమయంలో వారికి తెలియకుండా వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని కళాశాల గుర్తింపు రద్దు చేసి విద్యార్థులను వేరే కళాశాలలో తమ చదువులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్ వంశీ జిల్లా నాయకులు రాకేష్ రాజు ప్రతాప్ నరేష్ గోపి రోహిత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు....

# ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



### లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్

**ఖమ్మం/తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)**
ఖమ్మం ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను గురువారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులకు.. మొత్తం రూ. 3.34లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 02(అక్షరం న్యూస్):**
అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ముల్కనూర్ ఎస్సై సాయిబాబు పట్టుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు గురువారం పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండలంలోని కొప్పూరు గ్రామంలో గత కొన్ని రోజులుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది. టీఎస్ 03 ఈజడ్ 7185 రిజిస్ట్రేషన్ నంబర్ గల ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. పక్క సమాచారంతో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని, డ్రైవర్ తాళ్లపల్లి మహేష్ పై కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ఘనంగా పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు



**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 2/ అక్షరం న్యూస్:-**
భద్రాచలం మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనం గా నిర్వహించారు. గురువారం ఆయన జన్మది నాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ర.భ.అతిథి గృహం ఆవరణలో బాణాసంచా కాల్చారు. మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సే న్ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వీరయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్య కర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం మాట్లాడుతూ..వీరయ్య విలువలు కూడిన రాజ కీయ నాయకుడిగా గుర్తింపు పొంది భావితరా లకు దిక్సూచిగా నిలిచారని అన్నారు. ఈ కార్య క్రమంలో ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీలు,బి బ్లాక్ అద్యక్షులు సాంబశివరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయి,సీని యర్ నాయకులు బాలసాని వేణు,మద్దుకూరి ప్రసాద్,ఉప్పల హరిప్రసాద్,పిల్లారి శెట్టి మురళి, గాందేర్ల నాగేశ్వరరావు,పల్నాటి నాగేశ్వరరావు, జూబా రమేష్,మాజీ ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతాదేవి,తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు నిత్యవసర సరుకులు అందజేత



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 2 అక్షరం న్యూస్:**
మండల కేంద్రానికి చెందిన పాల మల్లేష్ గత కొన్ని నెలల నుండి అనారోగ్య సమస్యతో మంచానికే పరిమితం కాగా ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జిన్న సతీష్ రెడ్డి గురువారం మల్లేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.

## నవ చైతన్య యూత్ సంఘం సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 2 అక్షరం న్యూస్**
:మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో గల ఉషన్నపల్లి లో నవ చైతన్య యూత్ సంఘం సభ్యులు ప్రతి సంవత్సరం లాగానే కొత్త సంవత్సరం మొదటి రోజు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరంలో నూతన కార్యవర్గానికి స్వాగతం పలికారు ఎన్నికల అధికారిగా అనుముల రాజు వ్యవహరించారు మొదటగా యూత్ అధ్యక్షులుగా ముస్కురాములు ను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆ తర్వాత ఉపాధ్యక్షులుగా ముస్కు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా అనుముల బుచ్చయ్య, సహాయ కార్యదర్శిగా ముస్కు బుచ్చయ్య, కోశాధికారిగా ముస్కుఅశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు ముస్కు రాములు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి యూత్ సభ్యులం అందరం కలిసి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని నిరుపేదలకు బియ్యం మరియు నిత్యవసర వస్తువులు అందించామని అలాగే కరోనా టైం లో ప్రజలకు ఎన్నో సేవలు చేశామని రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అధ్యక్షులుగా నియమించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యత ఇచ్చినందుకు తన వంతు సహాయ సహకారాలు యూత్ సభ్యులకు, గ్రామ ప్రజలకు అందిస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు

# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి

### ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 2 అక్షరం న్యూస్**
నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకాంక్షించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణశ్రీ లకులి నూతన సంవత్సరం సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నూతన సంవత్సరంలో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, పల్లె పట్టణ ప్రాంతాల అభివృద్ధి చర్యలు, ఆర్.ఓ.బి బ్రిడ్జి , జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశు



ద్ధితో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కగా నిర్వహించుకోవాలని ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## మన వినోదం ఇంకొకరికి శోకం కాకూడదు....

### ఎస్సై రాజ్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, జనవరి 02(అక్షరంన్యూస్):**
గురువారం ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ చైనా మాంజా దారంతో గాలిపటాలు ఎగిరేకూడదని ఒక ప్రకటనలో తెలిపారు. మాంజదారంతో గాలిపటాలు ఎగురవేయడం వల్ల వాహనదారులు ప్రమాద బారిన పడుతున్నారన్నారు. ఎవరు కూడా మాంజా దారం కొనకూడదని ఈ సందర్భంగా తెలిపారు. మాంజా దారం వల్ల పలు ప్రాంతాల్లో వాహనదారులు మృత్యువాత పడ్డారని మన వినోదం ఇంకొకరికి శోకం కాకూడదని గుర్తు చేశారు. ఇంతటి ప్రమాదాలు జరుగుతున్నందున తప్పక జాగ్రత్త పాటించాలని ఎస్ఐ రాజ్ కుమార్ సూచించారు. మాంజా దారం వాడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మున్సిపల్ కార్పొరేషన్ లో 100% వసూళ్లు పెంచాలి...

**బకాయదారుల పై చర్యలకు సిద్ధం**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఆర్థిక సంవత్సరం మరో మూడు నెలల్లో ముగియనున్న నేపథ్యంలో పన్ను వసూళ్లలో వేగం పెంచి వంద శాతం వసూళ్లు చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ నగర పాలక సంస్థ రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో పెద్ద మొత్త%శీ%లో బకాయలు ఉన్న ఆస్తి పన్ను చెల్లి%శీ%పుదారులపై రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించారు. తొలుతగా జనవరి 2025 నాటికి లక్షా యాభయ్ వేల రూపాయల పైబడి ఉన్నఆస్తి పన్నుబకాయదారుల జాబితా సిద్ధం చేశారు.

1. ఇ.నెం. 21-3-111 మల్లేష్, ఇందిరా నగర్ , రూ.3,39,174.00
2. ఇ.నెం.21-2-19, 20 డి. విజయ లక్ష్మీ ,మార్కండేయ కాలనీ, రూ.3,08,722.00
3. ఇ.నెం. 18-3-84/1, రాధాస్వామి సత్సంగ్ అడ్డగుంటపల్లి రూ. 2,54,892.00
4. ఇ.నెం. 18-6-98, నిమ్మ మణెమ్మ , కళ్యాణ్ నగర్ , రూ. 1,89,336.00
5. ఇ.నెం. 19-5-0006, మహమ్మద్ ఖాజా అమీనోద్దీన్, మార్కెట్ ఏరియా, రూ. 1,70,624.00
6. ఇ.నెం. 5-6-140/, వాల విద్య సాగర్ రావు, వాల అనిత , కృష్ణా నగర్ , రూ. 1,57,532.00
7. ఇ.నెం. 16-10-260, వేరుకొండ రాజాసాబ్ గౌడ్, కళ్యాణ్ నగర్, రూ. 1,53,880.00

పెనాల్టీ తో సహా ఆస్తి పన్ను వెంటనే చెల్లించని పక్షంలో బకాయదారులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడానికి రామగుండం నగర పాలక సంస్థ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## రికార్డ్ స్థాయి పవర్ జనరేషన్ సాధించిన ఎన్టిపిసి .. మూడవ త్రైమాసికంలో 326 బిలియన్ యూనిట్లు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
భారతదేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పవర్ యుటిలిటీ అయిన ఎన్టిపిసి లిమిటెడ్ 2024-25 యొక్క మూడవ త్రైమాసికం ముగింపులో 326 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి నమోదు చేసింది. ఇది మునుపటి ఆర్థిక సంవత్సరంలో సంబంధిత కాలంతో పోలిస్తే 3.82% వృద్ధిని నమోదు చేసింది. ఈ వార్షిక సంవత్సరంలో 2024-25 మూడో త్రైమాసికం ముగిసే సమయానికి ఎన్ టి పి సి బొగ్గు స్టేషన్లు 76.20% సంచిత ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ ని సాధించాయి. 2024 క్యాలెండర్ సంవత్సరం ముగిసే సమయానికి, ఎన్ టి పి సి గ్రూప్ స్థాపన సామర్థ్యం 76,598 మెగావాట్లు ఈ ఏడాది అదనంగా 2724 మెగావట్ల స్థాపిత సామర్థ్యాన్ని జోడించింది. 76.6 గిగ్గావాట్ల కార్యాచరణ సామర్థ్యంతో పాటు, 9.6 గిగావట్ల పునరుత్పాదక సామర్థ్యంతో సహా అదనంగా 29.5 గిగా వాట్ల సామర్థ్యం నిర్మాణంలో ఉంది. 2032 నాటికి 60 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి కంపెనీ ప్రయత్నిస్తుంది. విద్యుత్ ఉత్పత్తితో పాటు, ఇ-మొబిలిటీ, బ్యాటరీ



స్టోరేజ్, పంప్డ్ హైడ్రో స్టోరేజ్, వేస్ట్-టు-ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ సొల్యూషన్స్ మొదలైన అనేక కొత్త వ్యాపార రంగాలలోకి ప్రవేశించింది మరియు కేంద్రపాలిత ప్రాంతాల విద్యుత్ పంపిణీకి బిడ్డింగ్లో పాల్గొంది. ఎన్టీపీసీ భారతదేశం యొక్క అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పవర్ యుటిలిటీ, ఇది దేశ విద్యుత్ అవసరాలలో 1/4 వంతును అందిస్తుంది. థర్మల్, హైడ్రో, సోలార్ మరియు పవన విద్యుత్ ప్లాంట్ల యొక్క విభిన్న పోర్ట్ఫోలియోతో, ఎన్టీపీసీ నమ్మకమైన, సరసమైన మరియు స్థిరమైన విద్యుత్తును దేశానికి అందించడానికి అంకితం చేయబడింది.

## కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పంచాయతీ అధికారులు

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 2 అక్షరం న్యూస్**



జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో డి ఎల్ పి ఓ లు, జిల్లా ఎంపీ ఓ లు కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి పుష్పగుచ మన్నించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో హాస్టల్ పిల్లలకు 35 చెద్దర్లు వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు వేణుగోపాల్, సతీష్ , ఎంపీఓలు సుదర్శన్ ,సమ్మిరెడ్డ , అనిల్ రెడ్డి , రమేష్ , వేణుమాధవ్ , షబ్బీర్ పాషా , ఆరిఫ్ పాషా , ఫయాజ్ అలీ, కిరణ్, గోవర్ధన్, ఉమేష్ , శేషియ్య సూరి , భాస్కర్ తదితర అధికారులు శుభాకాంక్షలు తెలిపినారు

## కలెక్టర్ కి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు



**పెద్దపల్లి టౌన్ జనవరి 02 అక్షరం న్యూస్**
సమీకృత పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం రోజున కలెక్టర్ కోయ శ్రీహర్షనికాంగ్రెస్ పార్టీ నాయకుడు తాళ్ల కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025 తెలియజేశారు.

## హాస్టల్ పిల్లల కోసం 35 దుప్పట్లు అందజేత

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-02 అక్షరం న్యూస్బీ**
జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే పిల్లల కోసం 35 దుప్పట్లను పంచాయతీ శాఖ అందించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పదివేల రూపాయల విలువచేసే 35 దుప్పట్లను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారి మండల పంచాయతీ అధికారుల బృందం హాస్టల్స్ లో చదివే పిల్లలకు అందించాలని కోరుతూ కలెక్టర్ కు అందజేయడం జరిగింది. నూతన సంవత్సరంలో పంచాయతీ శాఖ మరింత ఉత్సాహవంతంగా పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు వేణుగోపాల్, సతీష్, మండల పంచాయతీ అధికారులు సుదర్శన్, సమ్మిరెడ్డి ,అనిల్ రెడ్డి, రమేష్ ,వేణుమాధవ్, షబ్బీర్ పాష, ఆరిఫ్ పాషా, ఫయాజ్ అలీ ,కిరణ్ ,గోవర్ధన్, ఉమేష్, శేషయ్య సూరి, భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 2 / అక్షరం న్యూస్: -

రెవెన్యూ శాఖమాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఖమ్మం లోని వారి క్యాంపు ఆఫీస్ నందు ఐ ఎన్ టీ యు సి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఐ ఎన్ టీ యు సి నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ నూతన సంవత్సరం లో సింగరేణి కార్మికులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించడం జరిగినది. అదేవిదంగా సింగరేణి కార్మికుల సమస్యలు త్వరలోనే తీరుతాయని మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆశభావాన్ని వ్యక్తం చేయడం జరిగినది.

# జహీరాబాద్ శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల క్యాలెండర్ విడుదల



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 02 / అక్షరం న్యూస్

జహీరాబాద్ పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు హైస్కూల్లో నూతన సంవత్సర క్యాలెండర్ ను పాఠశాల వ్యవస్థాపకులు వెంకటయ్య గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ 1984వ సంవత్సరంలో వీధి ప్రజల సహకారంతో 16 మందితో ప్రారంభమైన పాఠశాల 40 సంవత్సరాలు పూర్తయినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగస్తులుగా స్థిరపడటం ఎంతో సంతోషమని అన్నారు.

# రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశం కి నోటిఫికేషన్ విడుదల

**ప్రవేశ పరీక్ష నమోదుకు చివరి తేదీ 01-02-2025**




చొప్పదండి/ కరీంనగర్,జనవరి 02 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ లో గల తెలంగాణా రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్సియల్ సైనిక్ పాఠశాల లో ఆరవ తరగతి ప్రవేశం కి నోటిఫికేషన్ విడుదల అయింది. ప్రస్తుతం అయిదవ తరగతి చదువుతున్న వారు 2014 వ సంవత్సరము జనవరి ఒకటవ తేదీ నుండి 2015 మార్చి 31 వ తేదీ మధ్యన జన్మించిన వారు మాత్రమే ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష రాసేందుకు అర్హులు అని, 100 రూపాయలు ప్రవేశ పరీక్ష నమోదుకు రుసుము అని, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ డైరెక్టర్ కే. సీ రావ్, ప్రిన్సిపాల్ జీ. కాళహస్తి లు తెలిపారు. ఈయొక్క ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష రాసేందుకు 2025 ఫిబ్రవరి ఒకటవ తేదీని చివరి తేదీ అనిసైనిక్ స్కూల్ డైరెక్టర్ తెలిపారు.

# నూతన సంవత్సరంలో నూతనోత్సాహం తో సాగిపోదాం....యిర్మీయా అధ్యక్షులు.



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 02 / అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గం జహీరాబాద్ పట్టణ కేంద్రంలో గల భారత్ నగర్ తమ్ముడు పల్లి పిబిసి కాలనీలో కాలనీ అధ్యక్షులు బ్రదర్ యిర్మియా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా బ్రదర్ యిర్మియా మాట్లాడుతూ గత సంవత్సరం అందరూ ఒడిదొడుకులు కష్టసుఖాలను అనుభవిస్తూ గడిపామని, ఈ నూతన సంవత్సరం అందరూ నూతన ఉత్సాహంతో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెన్ గన్ తెలుగు దినపత్రిక అధిపతి( ఎడిటర్ ) రాయికోటి నర్సింలు మాట్లాడుతూ కాలోని వాసులందరూ నూతన సంవత్సరంలో ఆరోగ్యంగా సుఖసంతోషాలతో, కష్టసుఖాలలో అన్నదమ్ముల వలె కలిసిమెలిసి జీవించాలని ఆశిస్తున్నానని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బ్రదర్ యిర్మియా, పాస్టర్ సునీల్, డ్యానియల్,కోరెషు, సురేష్, గంగాపురం యేసు, సీమోన్, మనోహర్, ఏసన్న, సంగప్ప, విజయ్, నోవా, లాలన్న, ప్రశాంత్, నర్సింలు, శ్రీకాంత్, మచ్చేందర్ బీదర్, రాజు బీదర్, దండు రవి,నవీన్ గడి, రత్నం గడి, ఈశ్వర్ మేస్త్రి, నర్సింలు జర్నలిస్ట్, అబ్రాహాం మాదిగ,మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొనదొడ్డి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన రేషన్ గోదాం హమాలీ చార్జీల జీవోను వెంటనే అమలు చేయాలి

## పెంచిన హమాలీ ల లేబర్ చార్జీల అమలు జీవో ను వెంటనే విడుదల చేయాలి



చొప్పదండి /కరీంనగర్, జనవరి 02( అక్షరం న్యూస్ )

తెలంగాణా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ రేషన్ గోదాం ల ఎమ్.ఎల్. సీ పాయింట్ ల హమాలీ లేబర్ చార్జీ లు ఒప్పందం ప్రకారం పెంచిన లేబర్ చార్జీల జీవో ను వెంటనే అమలు లోకి తీసుకురావాలని ఏఐటీ యూసీ అనుబంధ విభాగం అయిన చొప్పదండి మండల సివిల్ సప్లైస్ లేబర్ యూనియన్ హమాలీ కార్మికులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఈయొక్క సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య మాట్లాడుతూ రెండు దఫాలుగా యూనియన్లతో చర్చలు జరిపి కూలీ రేటు రూ.26కు అదనంగా రూ.3 పెంచుతూ రూ. 29 కి పెంచుతామని ఆ ఒప్పంద జి.ఒ ను విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు.ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ను పలుమార్లు కలిసినా ఫలితం లేకపోవడంతో రాష్ట్రంలోని సివిల్సప్లై కార్పొరేషన్ గోదాములలో పనిచేస్తున్న హమాలీలు గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె చేయడం జరుగుతుందని,అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ముందే తెలియజేసినప్పటికి ప్రభుత్వ%శీ% పట్టించుకోకపోవడం పై నిరాశ చెంది సమ్మె నిర్వహిస్తున్నామని అంతేకాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే గోదాములలో పనిచేయమని వారు తెలిపారు.

ఈలేబర్ చార్జీల పెంపు ఒప్పందం డిసెంబర్ 31 వ తేదీ 2023 తో ముగిసిందని, అలాగే జనవరి ఒకటవ తేదీ 2024 నుండి నూతన లేబర్ చార్జీలు అమలులోకి రావటానికి సంబందించి 2024 వ సంవత్సరము అక్టోబర్ 4 వ తేదీన తెలంగాణా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కమీషనర్ సమక్షంలో లో చర్చలు జరిగి, ఒప్పందము కూడా జరిగిందని, కానీ ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్లకు సంబందించిన జీవో ను నేటికీ కూడా విడుదల చేయలేదని, పెరిగిన రేట్లను అమలు చేయకపోవటం తో జనవరి ఒకటవ తేదీ నుంచి నిరవధిక సమ్మెను తెలంగాణా రాష్ట్రం లోని అన్ని ఎమ్. ఎల్. సీ పాయింట్ ల హమాలీ లు సమ్మెలో పాల్గొంటున్నారని ఆయన అన్నారు.ఒప్పందం ప్రకారం పెంచిన హమాలీ లేబర్ చార్జీల జీవో ను వెంటనే విడుదల చేసేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు.

ఈ సమ్మె లో హమాలీ కార్మికులు రాజయ్య, అంజయ్య, బాలరాజు,కనుకయ్య,మొండయ్య, లచ్చయ్య,వెంకటయ్య, వెంకటి,గౌరయ్య,తిరుపతి,రవి, మహేష్, రవి,శ్రీనివాస్,హనుమంతులు, అంజయ్య, రాజయ్య సమ్మెలో పాల్గొన్నారు.





# పైప్ లీకేజీ.. పట్టించుకోరేం?

**రెండు నెలలుగా వృథాగా పోతున్న నీరు..**

సంగారెడ్డి/ జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 02 అక్షరం న్యూస్

ఝరాసంగం మండలంలోని వనం పల్లి గ్రామంలో రెండు నెలలుగా పైప్లైన్ లీకేజీ అవడం వల్ల తాగునీరు వృథాగా పోతోంది. గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాలు పక్కపక్కనే ఉన్నాయి. వాటన్నింటికీ ప్రహరీ నిర్మిం చి గేటు ఏర్పాటు చేశారు. బోరుబావి నుంచి మిషన్ భగీరథ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చారు. అక్కడి నుంచి గ్రామానికి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. మధ్యలో రెండు చోట్ల పైప్లోన్ లీకేజీలు అవుతుండ టంతో పాఠశాల ప్రధాన గేట్ నుంచి నీరు పారుతుంది. ఫలితంగా విద్యార్థులు, చిన్నారులు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. బండరాళ్లను నీటి మధ్యలో వేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. సమస్య పరిష్కరించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు కలుషితమై వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి లీకేజీలను జరిక ట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 02 / అక్షరం న్యూస్

స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు..లబ్ధిదారుల వివరాలు..మినాజ్ ఫాతిమా నేతాజీ నగర్ అల్లిపూర్ 60,000అఫ్రీన్ బేగం

ఎస్బిహెచ్ కాలనీ అల్లీపూర్ 52,000 మహమ్మద్ ఇంతియాజ్ సుభాష్ గంజ్ 18000 కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్, నాయకులు మహమ్మద్ యాకూబ్, బండి మోహన్, తులసీదాస్ గుప్తా, శివప్ప ఎర్రోళ్ల, నసీర్, అప్పి రాజ్, ప్రవీణ్ చింటూ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల అల్పాహారంకు రూ 52 లక్షల మంజూరు



సంగారెడ్డి / జహీరాబాద్/ జనవరి 02 /అక్షరం న్యూస్

పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులలో అల్పాహారం అందించేందుకు 52 లక్షల రూపాయలు మంజూరైనట్లు వెంకటేశ్వర్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 2 నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, అల్పాహారం అందించాలని చెప్పారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత స్వర్గీయ ఎంఏ కబీర్ మూడో వర్ధంతి సభ

**సభలో పాల్గొన్న అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / జనవరి 2 / అక్షరం న్యూస్

మండల పరిధిలో మంచితనానికి అత్యున్నత పేరుగాంచిన దమ్మపేట పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కబీర్ గత మూడు సంవత్సరముల క్రితం హఠాత్ మరణం చెందడం చాలా బాధాకరమైన విషయమని స్థానిక ఆయన మిత్రులు బుధవారం సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. స్థానిక జీడిగింజలు గోడం సెంటర్లో ఉలవల రాంబాబు హోటల్ నందు ఏర్పాటుచేసిన మూడో సంస్మరణ సభకు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ విచ్చేసి కబీర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సంస్మరణ సభకు దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ దస్తగిర్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సంస్మరణ సభను ఉద్దేశించి దస్తగిర్ మాట్లాడుతూ కుల,మత, ప్రాంతాలకు అతీతంగా వ్యవహరించే నైతిక విలువలను కలిగినటువంటి ఒక మహా మనిషిని కోల్పోవడం చాలా బాధాకరమని,ఒక ముస్లిం మైనారిటీ కమిటీ లోనే కాక ఆపద అని వచ్చిన ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సౌకర్యం అందించారని, వ్యక్తిగత విషయానికొస్తే తాను ఈరోజు ఈ స్థితిలో ఉండడానికి గల కారణం స్వర్గీయ కబీర్ దీవెనలేనని ఆయన తెలియజేశారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ నిజాయితీపరుడైన కాంగ్రెస్ నేతను కోల్పోవడం విషాదకరమైన విషయమని ఆయన చూపించిన కాంగ్రెస్ వాద మార్గం మనందరికీ ఆదర్శప్రాయమని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సంస్మరణ సభ కార్యక్రమంలో ఎంఏ కబీర్ ముఖ్య స్నేహితులు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తో పాటు కాంగ్రెస్ జాతీయ దళ సేవా సభ్యులు ఉలవల రాంబాబు, చిన్నంశెట్టి చిట్టిబాబు, తెలుగుదేశం మండల అధ్యక్షులు వలి పాషా, పగడాల రాంబాబు, పెదబాబు, సిహెచ్ యుగంధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సత్య ప్రసాద్, గట్ల సర్వేశ్వరరావు, మహమ్మద్ అబ్దుల్ వసీం, మరియు కబీర్ అభిమానులు పాల్గొన్నారు.

## బాణోత్ మదన్ లాల్ కు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు...



ఖమ్మం/ వైరా జనవరి 2 (అక్షరంన్యూస్)

వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ను ఖమ్మంలో ఆయన నివాసం నందు కలిసిన వైరా బిఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అప్పం సురేష్, గుజ్జర్లపూడి దేవరాజ్ ,మోటపోతుల సురేష్ ,తోటకూర వీరబాబు యాదవ్ తదితరులు ఉన్నారు

## దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించిన బీజేఎంసీ కార్యాలయ సిబ్బంది




రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్: దివంగత, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి కమిషనర్ శరత్ చంద్ర హాజరయ్యారు. గ్రూప్ 4 నుంచి బాధ్యతలు స్వీకరించిన వార్డు ఆఫీసర్లకు నిర్వహించాల్సిన బాధ్యతలపై పలు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ శరత్చంద్ర మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిబ్బంది, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆఫీసర్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు...

### హాజరైన వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్



ఖమ్మం/ వైరా జనవరి 2 (అక్షరంన్యూస్)

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయసు

నుంచి రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుండి జనవరి 31వ తేదీ వరకు ప్రజల్లో, విద్యాసంస్థల్లో అవగాహన కల్పించడంలో భాగంగా కొనిజర్ల కేంద్రంలోని సమత సూపర్ జెమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ నేతృత్వంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించి వీడియోలు ప్రదర్శించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సమాజంలోని ప్రజలకు సెల్ ఫోన్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనం నడపడం సీట్ బెల్ట్ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సూపర్ జెమ్స్ స్కూల్ నందు చదువుతున్న గతంలో రవాణా శాఖలో హోంగార్డుగా పనిచేసి రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గొడ్డుగర్ల వెంకటరమణ కుమార్తె లిఖితను పరామర్శించారు. అనంతరం ..వైరా రవాణా శాఖ ప్రాంతీయ అధికారి ఏ. వరప్రసాద్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కొనతం ఉమాశంకర్,కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, ఉపాధ్యాయులు రవాణా శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ స్టవ్, సిలిండర్ వితరణ..



పెద్దపల్లి జిల్లా/ ముత్తారం / జనవరి 2 (అక్షరం న్యూస్): ముత్తారం మండలంలోని అడివి శ్రీరాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకి మధ్యాహ్న భోజన పథకం సౌకర్యార్థం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గంగాధర విజయ్ కుమార్ తండ్రి గతంలో మరణించగా తండ్రి జ్ఞాపకార్థంగా పాఠశాలకు వారి కుమారుడు విజయ్ కుమార్ గ్యాస్ సిలిండర్, గ్యాస్ స్టవ్ ను ఎంఈఓ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , పాఠశాల చైర్మన్ చిగురు స్రవంతి సాగర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యార్థం గ్యాస్ సిలిండర్,గ్యాస్ పొయ్యిలు వితరణ చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రధాన ఉపాధ్యాయులు ఓదెలు, పాఠశాల చైర్మన్ చిగురు స్రవంతి సాగర్, ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, సతీష్, రమేష్, సునీత, ఉష,రూబీనా శంకర్ తోపాటు తదితరులున్నారు.

## దేశాయిపేట గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



చొప్పదండి /కరీంనగర్,జనవరి 02 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామ అంబేద్కర్ సంఘం గ్రామ నూతన కమిటీ వేశారు. అంబేద్కర్ సంఘం దేశాయిపేట గ్రామ అధ్యక్షునిగా కాంపల్లి శంకరయ్య మాదిగను ఎన్నుకున్నారు.చంటి కొండయ్య ను ఉపాధ్యక్షుడిగా, చంటి గంగయ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ మాదిగ,అంబేద్కర్ సంఘం నాయకులు కాసపాక గంగ సామి,చంటి బాబు,గజ్జల గంగయ్య, నరసయ్య, రాజయ్య, బాబు,ఎలుక పెల్లి గంగరాజు, గజ్జల కనకయ్య, పులిపాక అజయ్, దాసరి మల్లయ్య, పెద్దన్న సాగర్,రవి బాబు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## కార్తీక్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ ఎస్ నాయకులు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్: రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని యువ నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి, రాజేంద్రనగర్, సులేమాన్ నగర్,శాస్త్రీపురం డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని అన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ తరపున పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు ధర్మారెడ్డి, రాఘవేందర్ యాదవ్, లక్ష్మి రాజ్, సరిత మహేష్ ,సులేమాన్ నగర్ అధ్యక్షుడు జహీర్, శాస్త్రి పురం అధ్యక్షులు ముక్రంఖాన్, అరుణ్ ముదిరాజ్, మైసిరెడ్డి, భగవాన్ దాస్, సరికొండ దుర్గేష్, సురేష్, పటేల్, ఉప్పల్ శీను, కార్తీక్ ముదిరాజ్, అశోక్ కుమార్, మహేష్, రాయుడు, రాజ్ కుమార్, రిషి, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తనదైన శైలిలో లా అండ్ ఆర్డర్ కాపాడుతున్న దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 2 / అక్షరం న్యూస్

దమ్మపేట మండల సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి తనదైన శైలిలో సక్రమంగా డిసెంబర్ 31, జనవరి 1 రోజుల్లో విధులు నిర్వహించారని స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. డిసెంబర్ 31 పురస్కరించుకొని మండల ప్రజలు సంవత్సర వీడ్కోలు కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో, స్నేహితులతో ఆనందంగా గడుపుకోవాలని, ఎటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పూనుకోవద్దని ఆయన ముందుగానే సూచించిన విధానం ప్రకారమే 31, జనవరి 1 నూతన సంవత్సర వేడుకలలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు వాటిల్లకుండా తమ సిబ్బందితో కట్టుదిట్టమైన పహారా ఏర్పాటు చేసి మండల పరిధిలో సురక్షితంగా నూతన సంవత్సర వేడుకలు ప్రజలు జరుపుకోవడం పట్ల, ఇంతవరకు దమ్మపేట పరిధిలోని డిసెంబర్ 31 వేడుకలు రాత్రి 11 గంటల లోపే ముగించుకొని ప్రజలు ఎవరి ఇళ్లకు వారు సురక్షితంగా చేరుకోవడం ప్రథమం అని ఈ ఘనత స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి దక్కుతుందని యువత తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎస్సై కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## మృతురాలు భారతమ్మకు నివాళులర్పించిన పైడి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 2 / అక్షరం న్యూస్

మండల పరిధిలోని మొద్దుల గూడెం గ్రామానికి చెందిన దొడ్డ శ్రీనివాసరావు మాతృ మూర్తి భారతమ్మ దశదినకర్మకు దమ్మపేట మండల మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు విచ్చేసి భారతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దొడ్డ శ్రీనివాస్ రావు తనముఖ్య స్నేహితుడని అతని మాతృమూర్తి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అని శ్రీనివాసరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి అని తెలిపారు.

## సివిల్ సప్లై హమాలిల్లాగానే జిసిసి హమాలీలకు సౌకర్యం కల్పించాలి.

**జిసిసి హమాలీ నాయకుడు భోగిం సత్యం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / నమ్మి పేట మండలం / జనవరి 2 / అక్షరం న్యూస్ :-

దమ్మపేట మండల కేంద్రంలోని జిసిసి హమాలీలు గత సంవత్సరం ప్రకటించిన పిఎఫ్ ను తక్షణమే అమలు చేయాలని గురువారం నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లుగా జీసెస్ హమాలి సంఘం నాయకులు భోగిం సత్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసీసీ హమాలీలకు ఐడి కార్డులు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...



పెద్దపల్లి జిల్లా / ముత్తారం / జనవరి 2 (అక్షరం న్యూస్): ముత్తారం మండలం హరిపురం గ్రామస్తులకు ఐటి పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి జారీ అయిన చెక్కులను లబ్ధిదారులు యారా సాయి రెడ్డి కి 50,000/- రూపాయలు,తాడూరి రమేష్ కు 28000/-,జంగపెల్లి విజయ్ కు 23000/- రూపాయలు విలువ గల చెక్కులను ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం రోజున అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్ల బాలాజీ, హరిపురం మాజీ గ్రామ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు మాజీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రెటరీ చేనవేన సాయికుమార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేధో సంపత్తి పెంపుకు చదరంగం ఎంతో ఉపయుక్తం - ప్రభాకరాచారి



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్: చదరంగం క్రీడ మేధో సంపత్తిని పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎం ప్రభాకర్ చారి, ప్రధాన కార్యదర్శి జి శరవన్ కుమార్ లు అన్నారు. గురువారం మండల స్థాయి అంతర ప్రైవేట్ పాఠశాలల క్రీడోత్సవాల్లో భాగంగా గురునానక్ స్కూల్లోని దశ్మేష్ ఆడిటోరియంలో సబ్ జూనియర్ విభాగాల చెస్ క్రీడ పోటీలను నిర్వహించారు. జిల్లా సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఏ.యాదగిరి, మండల సంఘం కోశాధికారి ఎస్సార్ రజనీకాంత్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి వేణుగోపాల్, బోయ లక్ష్మణులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదరంగం ఆటతో మేధో సంపత్తి పెంపొందుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోవడానికి ఎత్తుకు పై ఎత్తు వేయడానికి కావలసిన మెలకువలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి చదరంగం క్రీడా ఆడటం వల్ల ఎత్తుకు పై ఎత్తు వేసే నైపుణ్యం పెంపొందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు రాజేంద్రప్రసాద్, కరుణాకర్, మధుసూదన్, మహ్మద్ వాజిద్, శేషు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మణికొండ టిఆర్ఎస్ నాయకులు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. గురువారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కార్తీక్ రెడ్డిని గండిపేట్ మండలం మణికొండ మున్సిపాలిటీకి చెందిన పలువురు నాయకులు కార్తీక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డికి వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ ఆరిఫ్, గుట్టమీద నరేందర్, విటల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాగపూర్ణ శ్రీనివాస్





రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్:
రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సహకారంతో నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యే, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరేందర్ రెడ్డి, పత్తి ప్రవీణ్, పత్తి శ్రీకాంత్, కుతాడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్:
నూతన సంవత్సరంలో ప్రజలకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేరువ చేయడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పలువురు నాయకుల నడుమ ఆయన వేడుకలను జరుపుకున్నారు. ఈ మేరకు కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ళ శ్రీరాములు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బాలిరెడ్డి రెడ్డి, ఏర్పుల కుమార్, నాయకులు లక్ష్మయ్య, గంగాధర్, శివగంగా, స్పందన మల్లేష్, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పు తీర్చలేక మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్:
ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న అప్పులు తీర్చలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి లంగర్ హౌస్ లో ఇటీవల ఓ ఇంటి నిర్మాణం చేపట్టాడు. కాగా ఇంటి నిర్మాణానికి అప్పులు తీసుకువచ్చి నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తుంది. అయితే తీసుకున్న అప్పును తిరిగి చెల్లించకపోవడంతో అప్పు ఇచ్చిన వారి వేధింపులు మల్లికార్జున్ పై తీవ్రమయ్యాయి. దీంతో తీవ్రంగా మనస్థాపానికి గురైన మల్లికార్జున్ గండిపేట్ కు వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. దీంతో 80 కాలిన గాయాలయ్యాయి. ఈ మేరకు మల్లికార్జున్ ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ కార్మికురాలి మృతికి సంతాపం తెలిపిన సిపిఎం నాయకులు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్:
మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన మాటను విస్మరించడం బాధాకరమని రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, సిఐటియు నాయకులు జంగయ్య, గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు యాదగిరిలు అన్నారు. గండిపేట్ మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న 65 సంవత్సరాల కార్మికురాలు గంగని లక్ష్మమ్మ మృతి చెందడంతో గురువారం ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాల పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందికి కనీస ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. పర్మినెంట్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు అమలుకు కావడం లేదని అన్నారు. పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగినా పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. మరణించినా ఎలాంటి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి కానీ ఇప్పటివరకు ఆ దిశగా పని చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఎనిమిది గంటల పని సమయాన్ని సైతం అమలు చేయడం లేదని మండిపడ్డారు. కార్మికులకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. అంతే కాకుండా పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాన్ని సైతం కార్మికులకు కల్పించాలని అన్నారు. అనంతరం మృతురాలి కుటుంబానికి రూ.4 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు సురేష్, నవీన్, కోశాధికారి, నరేందర్, సిహెచ్ వెంకటేష్, జగన్ మోహన్ రావు, మల్లేష్, సుభాష్, రామాంజనేయులు, శ్రీధర్, ట్రోఫిక్, కృష్ణ, సిహెచ్ రాము, లక్ష్మీ నారాయణ, కార్మికురాలు భారతమ్మ, అంజమ్మ, పార్వతమ్మ, స్వరూప, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తరలింపు ప్రయత్నాన్ని అడ్డుకుంటాం

**బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆది మూలం సతీష్ కుమార్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 2/అక్షరంన్యూస్: బిఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో మాజీ ముఖ్యమంత్రి కె సి అర్ వి ప్లవాత్మకమైన నిర్ణయంతో నాగిరెడ్డి పెట్ మండలంలోని మాల్టుమ్మెద శివారులో వ్య వసాయ పాలిటెక్నిక్ కళాశాలనుమంజూరు చేసిన విషయం తెలిసిందే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య ధోరణికి గురై క ళాశాలను ఎత్తివేసి వేరే జిల్లాకు తరలించ దానికి ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చ ర్య అనిబిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆది మూలం సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తీ వ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు గురువారం ఆ యన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థనునిర్లక్షంచేయడా నికి కంకణం కట్టుకుందని అన్నారుగతంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఐ టి ఐ కళాశాలను తరలించే ప్రయత్నం చేస్తే బిఆర్ఎస్ పార్టీ తరపునఉన్నతాధికారుల తో చర్చించి ఎత్తివేసే ప్రయత్నాన్ని విరమిం చిన విషయం ఆయన గుర్తు చేశారుమళ్లీ ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తరలించే కుట్ర చే స్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని దీన్ని ఎ ట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఆయన హెచ్చరించారు కళాశాల తరలింపు వార్త నిజమైన పరిస్థితిలో మాత్రం బి ఆర్ ఎస్ పార్టీ తరపున త్వరలోనే కళాశాల సందర్శ న కార్యక్రమం ఉంటుందని ఆయన హెచ్చ రించారు ప్రస్తుతంకళాశాల పరిస్థితిపై ఆరా తీస్తున్నట్లు ఆయన తెలిపారు అభివృద్ధిలో నియోజకవర్గం దూసుకుపోతోందని ప్రగ ల్బాలు పలికే పాలకులు దీనిపై దృష్టి సా రించి ప్రజల సమస్యలను పరిష్కరించా లని ఆయనడిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు జి తేందర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఏగుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మహిళ నాయకురాళ్లు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్: నూతన సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్సీ కవిత పార్టీ క్యాడర్ కు సూచించారు. గురువారం మణికొండ మున్సిపాలిటీకి చెందిన నాయకులతో కలిసి మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పార్టీ తరఫున ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. కవితను కలిసిన వారిలో సుమ నళిని, రాజేశ్వరి, అన్ను, హరి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవ యువ యూత్ క్లబ్ 23 వ వార్షికోత్సవ వేడుకలు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 02/ అక్షరం న్యూస్:
మైలార్ దేవ్ పల్లి నవ యువ యూత్ క్లబ్ ప్రభుత్వ పాఠశాలల, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. క్లబ్ స్థాపించి 23 ఏళ్లు పూర్తి కావడంతో గురువారం వార్షికోత్సవ వేడుకలను మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ శ్రీరామ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా సామాజిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. క్లబ్ స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు అనేక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రధానంగా విద్య, వైద్యానికి సంబంధించిన అంశాల్లో సేవలు అందించేందుకు పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు క్లబ్ చూపుతున్న చొరవ మరువలేనిదని అన్నారు. సమాజ శ్రేయస్సులో క్లబ్ పాత్ర మరువలేదని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సిపాల్ శంకర్ను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి క్లబ్ తరఫున కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, రాజు, కె.కృష్ణారెడ్డి, కిషోర్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త బానోత్ మల్లికార్జున్ ను పరామర్శించిన.. ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)
కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడ్డ తిరుమలపాలెం మండలం సుద్ధవాగుతండా కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బానోత్ మల్లికార్జున్ ను ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్సీ %ఽ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య. బిఆర్ఎస్ కార్యకర్త బానోతు మల్లికార్జున్ పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై తక్షణం చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసులు తక్షణం చర్యలు తీసుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో వీరితోపాటు ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బానోత్ రవి, ముత్యాల అప్పారావు, మహర్షి కొల్లిపర తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం శుభవార్త

**కేంద్రం ఇచ్చే సాయానికి పదివేల జోడింపు**

అమరావతి,జనవరి2((అక్షరం న్యూస్:
:రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది . రైతులకు కేంద్రం ఇస్తున్న రూ. 10వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున మరో రూ. 10వేలు ఇవ్వాలని ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అంతే కాకుండా.. మత్స్యకారులకు కూడా ఫిషింగ్ హాలిడే సమయంలో రూ. 20వేలు ఇవ్వాలని కేబినేట్ నిర్ణయించింది. వచ్చే విద్యాసంవత్సరం నుండి తల్లికి వందనం చెల్లింపు ప్రారంభించాలని నిర్ణయించింది. జనవరి 8న ప్రధాని మోడీ విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో మోడీ పర్యటనకు సంబంధించి సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ పర్యటనలో గ్రీన్ హైడ్రోజెన్ హబ్ కు శంకుస్థాపన మోడీ చేయనున్నారు. దీంతో పాటు అమరావతిలో రూ. 2 వేల 723 కోట్లతో రెండు పనులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి త్వరలోనే కొత్త టెండర్లను ఆహ్వానించాలని నిర్ణయించింది క్యాబినెట్. ఈ సమావేశంలో మున్సిపల్ చట్టం సవరణకు ఆమోదం తెలిపింది క్యాబినెట్. సోలార్, విండ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది క్యాబినెట్. క్యాబినెట్ నిర్ణయం పట్ల ఏపీ రైతులు, మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలకు సిపిఐ (ఎం) సిద్ధం

- ఆరు గ్యారంటీల అమలుకై ఉధృతంగా ప్రజా పోరాటాలు..
- పార్టీ శ్రేణులు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి..
- ప్రజలందరూ పోరాటాలకు కలిసి రావాలి.
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.





ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)

ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు సిపిఐ(ఎం) పార్టీ సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను జనవరి నెలలో అమలు చేయకపోతే ప్రజలను సమీకరించి ఉధృతంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఖమ్మం జిల్లా ఏన్కూర్ లో సిపిఐ(ఎం) వైరా డివిజన్ స్థాయి విస్తృత సమావేశం బాణోత్ బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతా హామీలను పాక్షికంగా అమలు జరిపి మొదటి సంవత్సరంలోనే అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అయినా హామీలను సంపూర్ణంగా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్ల పెంపు, మహిళలకు నెలకు 2500 రూపాయలు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు పథకాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేయని పక్షంలో ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేసేంతవరకు ప్రజా పోరాటాలకు సిపిఐ(ఎం) పార్టీ రూపకల్పన చేయడం జరుగుతుందని, ఇట్టి సమస్యలపై పోరాటాలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని, అన్నారు.

### గడపగడపకు సిపిఎం కార్యక్రమం జయప్రదం చేయండి.

### ...సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

అనంతరం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ జనవరి మూడో తారీకు నుండి వైరా నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించే గడప గడపకు, ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని ప్రజల సమస్యలు గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం మార్చి నెలలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని, ప్రజా పోరాటాలకు ప్రజలందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం భారీ ప్రదర్శన.

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఐ(ఎం) రాష్ట్ర 4 మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఏన్కూరు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎర్ర చీర, ఎర్ర చోక్క దరించి, ఎర్ర జెండా చేతపట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. సిపిఎం జిందాబాద్, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి అంటూ నినధిస్తూ ఉత్సాహంతో ఆకర్షణీయంగా సాగిన ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, సుంకర సుధాకర్, మండల కార్యదర్శులు దోంతెబోయిన నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, కుందనపల్లి నరేంద్ర, చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల రాములు, మచ్చా మణి, గుడ్ల వెంకటేశ్వర్లు, ఇటికల లేనిన్, బచ్చుల వెంకటేశ్వర్లు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## త్రిబాణధారి బార్బరిక్‌తో ప్రేక్షకుల ముందుకు సత్యరాజ్



టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తో మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్రను ఎలివేట్ చేసే ఇంట్రడక్షన్ వీడియో స్టన్నింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## పెళ్లి చేసుకున్న పుట్టబుమ్మ సింగర్



బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయోన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకోచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

## పాటల కోసమే రూ. 75 కోట్లు

తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ సినిమాలంటేనే భారీ బడ్జెట్‌తో ఉంటాయి. స్టంట్స్‌కే కాదు సినిమాలో వచ్చే పాటల కోసం కూడా డబ్బులను కోట్లల ఖర్చు చేస్తుంటాడు శంకర్. అయితే శంకర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో కియరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇండియన్ 2 వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు శంకర్. అయితే ఈ సినిమాకు పాటలకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్‌ను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమాలో కేవలం పాటల కోసమే రూ. 75 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ విషయాన్ని సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాలో ఒక్కో పాటకు ఒక్కో ప్రత్యేకత ఉన్నట్లు వెల్లడించాడు. ఈ మూవీలోని ఫస్ట్ సింగిల్ జరగండి జరగండి సాంగ్‌కు ప్రభుదేవా కొరియోగ్రఫీ చేయగా.. 600 మంది డాన్సర్లు ఈ పాటలో పాల్గోన్నట్లు తెలిపింది. 13 రోజుల పాటు షూటింగ్ చేసిన ఈ సాంగ్‌లో. 70 అడుగుల ఎత్తయిన కొండ, విలేజ్ సెట్, అందుకు తగిన కాస్ట్యూమ్స్, అన్నింటినీ పర్యావరణహితమైన జనపనారతో తయారు చేసినట్లు ప్రకటించింది.

## జస్‌ప్రీత్ బుమ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే

విరాట్, రోహిత్ రిటైరైనా నష్టం లేదు

ఆసీస్ మాజీ కోచ్ డారెన్ లెమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు

భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై ప్రస్తుత పరిస్థితుల్లో భారీ ఒత్తిడి ఏర్పడింది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన వైట్‌వాష్, ఆపై ఆసీస్‌తో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు 1-2తో వెనకబడింది. తాజాగా మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో ఓటమి నేపథ్యంలో గంభీర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దెబ్బతో, గంభీర్‌ను కోచ్‌గా కొనసాగించడంపై కామెంట్లు వస్తున్నాయి. కొంతమంది తమకు అగ్ర ఆటగాళ్ల వీడ్కోలు అవసరమంటూ, గంభీర్‌ను ప్రధాన కోచ్‌గా కొనసాగించడం అనర్థమని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో, ఆసీస్ మాజీ కోచ్ డారెన్ లెమన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసాడు. "రాబోయే రోజుల్లో విరాట్, రోహిత్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి. వారు జాతీయ జట్టుకు చాలా కాలం సేవలందించారు. వారు రిటైర్మెంట్ తీసుకున్నా, భారత క్రికెట్‌కు ఎలాంటి ఇబ్బంది లేదు. జట్టులో ఉన్న అద్భుతమైన యువ ఆటగాళ్లు భారత క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో, యశస్వి జైస్వాల్ ఒక కొత్త ప్రతిభగా ఎదుగుతున్నాడు. అతడు మాతో పాటు ఉన్న ఆటగాళ్లలో అత్యుత్తమ ప్లేయర్. అతడి ఆట చాలా ఆసక్తికరంగా ఉందని చెప్పవచ్చు.

# కంప్యూటర్, డి.టీ.పి శిక్షణ తరగతులు ప్రారంభించిన రామగుండం శాసన సభ్యులు ఠాకూర్ మఖన్ సింగ్ అర్.జి.1 జిఎం శ్రీ లలిత్ కుమార్

**తిలక్ నగర్ సెంటర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో కంప్యూటర్, డి.టీ.పి శిక్షణ తరగతులు ప్రారంభించిన రామగుండం శాసన సభ్యులు ఠాకూర్ మఖన్ సింగ్ అర్.జి.1 జిఎం శ్రీ లలిత్ కుమార్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో తిలక్ నగర్ సెంటర్ డౌన్ లో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో కంప్యూటర్, డి.టీ.పి శిక్షణ తరగతులు రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మఖన్ సింగ్ అర్.జి.1 జిఎం శ్రీ లలిత్ కుమార్ ప్రారంభించారు. ఈ కోర్సులో 25 మందికి 45 రోజుల పాటు నిర్వహించబడుతుందని తెలిపారు. అదే విధంగా తిలక్ నగర్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ముందువున్న లో సింగరేణి వారి ఆధ్వర్యంలో నూతన పార్క్ కోసం ఏర్పాటు చేసిన స్థలం లో ముఖ్య అతిథితుల ఏం.ఎల్.ఏ గారి చేతుల మీదుగా మొక్కలను నాటాటం జరిగింది.

సింగరేణి సంస్థ ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే ఒక గొప్ప ప్రభుత్వ రంగ సంస్థగా వెలుగొందుతుంది

సింగరేణి సంస్థ ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతున్నది

సింగరేణి కంపెనీలో కార్మికులు రక్తాన్ని చెమటగా మారుస్తూ దేశానికి వెలుగులు అందించడంలో కార్మికుల పాత్ర అభినందనీయం సింగరేణి సంస్థ నాడు తట్ట చెమ్మసులతో ప్రారంభము అయి నేడు ఆధునికత యంత్రాలతో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ ముందుకు సాగుతుంది

సింగరేణి సంస్థ ద్వారా రామగుండం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూ ఈ ప్రాంత అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతుంది అని చెప్పడం జరిగింది

నేను ఎమ్మెల్యేగా గెలిచినాక తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి ఒక సింగరేణి కార్మికుని రూపంలో వెళ్లి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది... అది సింగరేణి కార్మికుల మీద నాకు ఉన్న ప్రత్యేకమైన ప్రేమ అభిమానం

సింగరేణి కార్మికులకు త్రాగునీరు విషయంలో ఇబ్బంది తలెత్తడంతో సింగరేణి చైర్మన్ తో మాట్లాడి రక్షిత మంచినీటి కోసం గ్రావిటీ ఫిల్టర్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది

సింగరేణి కార్మికులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటారని సంస్థ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తాను అని చెప్పడం జరిగింది

గత బి ఆర్ ఎస్ పాలనలో సింగరేణి పూర్తి స్థాయిలో విధ్వంసము కి గురి అయ్యింది అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సింగరేణి సంస్థ పురోగభివృధికి పాటుపడుతుందని చెప్పడం జరిగింది

సింగరేణి సంస్థ మరియు జెన్ కో ద్వారా రామగుండంలో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నీ, మేడిపల్లి %ూజ%-4 లో సింగరేణి 500 మెగావాట్ల జల విద్యుత్ ప్లాంటు త్వరలోనే నెలకొల్పబొతుందని చెప్పడం జరిగింది

కాంగ్రెస్ పార్టీ సింగరేణి ప్రైవేతీకరణకి వ్యతిరేకంగా పోరాటం చేసింది అని, కొత్త బొగ్గు గనులు కోసము ప్రయత్నాలు చేస్తుంది అని చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు కాంగ్రెస్ పార్టీ నేతలు మహంకాళి స్వామి కాలువ లింగస్వామి పాత పెల్లి ఎల్లయ్య పెద్దెల్లి ప్రకాష్ ముస్తఫా తిప్పారాపి సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పెట్టారు మాజీ కార్పొరేటర్లు సింగరేణి అధికారులు తదితరులున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609